నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నిజామాబాద్-కామారెడ్డి

1

శుక్రవారం | సెప్టెంబర్ 06, 2024 | www.navatelangana.com

మండలంలో కూలిన 17 ఇండ్లు

- తహసీల్దార్ శ్రీనివాసరావు



నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

నాగిరెడ్డిపేట మండల వ్యాప్తంగా 17 నివాసపు ఇండ్లు కూలిపోయినట్లు తహసీల్దార్ శ్రీనివాసరావు తెలిపారు. గురువారం వరకు తమకు వచ్చిన సమాచారం మేరకు ఇప్పటివరకు 17 ఇండ్లు కూలిపోయినట్టుగా గుర్తించినట్లు తెలిపారు. గ్రామాలలో సమాచారం మేరకు కూలిపోయిన ఇండ్ల విచారణ నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇంకా ఏమైనా గ్రామాలలో కూలిన ఇండ్లు ఉంటే సర్వే నిర్వహించి ఉన్నతాధికారులకు నివేదిక పంపనున్నట్టు తెలిపారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని బస్వాపూర్, సిద్ధరామేశ్వరనగర్ గ్రామాలకు చెందిన డబుల్ బెడ్ రూమ్‌లను ఆర్డీవో రంగనాథరావు ఆధ్వర్యంలో గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ.. బస్వాపూర్ గ్రామానికి చెందిన 42, సిద్ధరామేశ్వరనగర్ గ్రామానికి చెందిన 8 కుటుంబాలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను డ్రా పద్ధతిన ఎంపిక చేసి ప్రశాంతంగా ఎలాంటి గొడవలు లేకుండా పంపిణీ చేసినట్టు తెలిపారు. ఈ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మార్వో శివప్రసాద్, ఎస్ఐ సాయికుమార్, ఆర్ఐ బాలయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



డ్రా పద్దతిన ఎంపిక చేస్తున్న అధికారులు



అధికారులతో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్

బాధితులకు సబ్ కలెక్టర్ భరోసా

- విద్యార్థిని తల్లిదండ్రులకు ఓదార్పు
- నవతెలంగాణ వార్తకు స్పందన

నవతెలంగాణ-నసురుల్లాబాద్

నసురుల్లాబాద్ మండలం నాచుపల్లి గ్రామంలో మంగళవారం కురిసిన భారీ వర్షానికి పిడుగుపాటుకు విద్యుత్ ఘాతంతో మృతి చెందిన స్వాతి అనే విద్యార్థి కుటుంబ సభ్యులను బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి పరామర్శించారు. గురువారం నవతెలంగాణ పత్రికలో (బాధితులకు భరోసా ఏది?) అంటూ వార్త ప్రచురితం కావడంతో స్పందించిన బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి నాచుపల్లిలో పిడుగుపాటుకు విద్యుత్ ఘాతంతో మృతి చెందిన విద్యార్థిని స్వాతి ఇంటికి చేరుకొని కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యాన్ని ఇచ్చారు. తమ ఇంటికి సబ్ కలెక్టర్ రావడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. చేతికి అందిన కూతురు మృతి చెందిందంటూ కన్నీరు పెట్టారు. విద్యుత్ ఘాతంతో మృతి చెందిన బాలికను తీసుకురాలేమని మీరు ధైర్యంగా ఉండి మరో కూతురును మంచి జరిపించాలని సూచించారు. పూర్తి వివరాలు పంపిస్తే ఉన్నతాధికారులకు నివేదిక పంపిస్తానన్నారు. విద్యుత్ అధికారులతో మాట్లాడి సాయం అందేలా చూస్తానని భరోసానిచ్చారు. విద్యార్థిని స్వాతి మృతి ఎలా జరిగిందంటూ అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ అధికారులు గ్రామాల్లో తిరుగుతూ విద్యుత్ వైర్లు ఇంటిపై పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వర్షాల్లో తరచూ ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని ఆమె అన్నారు. ఇటువంటి ఘటన జరగకుండా విద్యుత్ అధికారులు, సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో పొదుపు పట్ల అవగాహన కల్పించాలని ఇలాంటి ప్రమాదవశాత్తు ఘటనలు జరిగినప్పుడు సంఘాలు వెన్నుదన్నుగా ఉంటాయన్నారు. ఐకెపి అధికారులు, సిబ్బంది గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రతి మహిళ నుంచి పొదుపు చేయడం నేర్పాలన్నారు. వీరి వెంట తహసీల్దార్ ప్రణయ్ కుమార్, డిప్యూటీ తహసీల్దార్ భవయ్య, ఇంచార్జ్, ఆర్ఐ హన్మండ్లు, ఎంపీడీవో సూర్యకాంత్, మాజీ సర్పంచ్ భర్త మంగలి సాయిలు తదితరులు పాల్గొన్నారు.



బాధితులను ఓదారుస్తున్న సబ్ కలెక్టర్

ఉపాధ్యాయులు జాతి నిర్మాతలు

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

నవతెలంగాణ-కామారెడ్డి

ఉపాధ్యాయులు జాతి నిర్మాతలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో భారత మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించి జిల్లాలోని ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన జిల్లాలోని 28 మంది ఉపాధ్యాయులను శాలువా, ప్రశంస పత్రంతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు జాతి నిర్మాతలని, సమాజంలో వారి పాత్ర చాలా గొప్పదని తెలిపారు. మిమ్మల్ని మార్గదర్శకులుగా తీసుకొని మీ అడుగుజాడల్లో నడుస్తూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉత్తమ పౌరులుగా ఎదుగుతారని అన్నారు. ఇప్పుడు మీ వద్ద చదివేవాళ్ళు 10, 20 సంవత్సరాలలో ఉన్నత స్థానంలో ఉంటారని, ఉపాధ్యాయుల సహకారం వలనే మనమందరం ఈ స్థాయికి చేరుకున్నామని మనల్ని మన ఉపాధ్యాయులు ప్రోత్సహించిన మాదిరిగానే మీరు కూడా విద్యార్థులకు గుణాత్మక బోధన చేస్తూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన పాఠశాలలలో 100 శాతం పనులు పూర్తి చేశామని, అందుకు కృషి చేసిన ఉపాధ్యాయులను అభినందించారు. అలాగే ప్రతి ఉపాధ్యాయుడు కష్టపడి పనిచేసి విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయాలని, రానున్న పదవతరగతి పరీక్షలలో జిల్లాను టాప్ 5లో ఉంచేలా కృషి చేయాలని అన్నారు. విద్యతో పాటు క్రీడలలో విద్యార్థులను ప్రోత్సాహించాలని, మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలిస్తూ నాణ్యతగా ఉండేలా చూడాలన్నారు. గురుకుల విద్యాలయాలలో విద్యార్థులు కుటుంబాలకు దూరంగా ఉంటారని వారికి అన్ని రకాలుగా తోడుగా ఉండాలన్నారు. జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి గురువుల ఔన్నత్యాన్ని గుర్తుచేశారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ జాతికి చేసిన సేవలను కొనియాడారు. జిల్లా విద్యాశాఖ అధికారి రాజు ఈ సందర్భంగా జిల్లాలో విద్యారంగంలో జరుగుతున్న ప్రగతిని వివరించారు. కార్యక్రమంలో విద్యాశాఖ సమన్వయ కర్తలు ఉమారాణి, వేణుగోపాల్, నాగవేందర్, కృష్ణ చైతన్య, వెంకట రమణ రావు, జిల్లా పరీక్షల విభాగ అసిస్టెంట్ కమిషనర్ బలరాం, పరీక్షల విభాగ కార్యదర్శి నీలం లింగం, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, మండల విద్యాశాఖ అధికారులు, నోడల్ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉత్తమ ఉపాధ్యాయుల కుటుంబ సభ్యులు, జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ అశిష్ సాంగ్వాన్

పర్యావరణ పరిరక్షణకు సహకరించాలి..

మట్టి గణపతిని పూజించి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ జిల్లా ప్రజలకు సూచించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్లోని వివిధ శాఖల అధికారులకు సిబ్బందికి పర్యావరణహితమైన మట్టి గణపతులను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. గణేష్ నవరాత్రులలో వినాయకుని ప్రతిమలను పూజించడం, అనంతరం నీటి వనరులలో నిమజ్జనం చేయడం మన సాంస్కృతిలో భాగమని అన్నారు. ఆనందంగా జరుపుకునే ఈ పండుగ వలన పర్యావరణానికి అపాయం కలుగకూడదని రాష్ట్ర ప్రభుత్వం కాలుష్య నియంత్రణ మండలి వారి ద్వారా మట్టి వినాయకులను సిద్ధం చేసి ఉచితంగా ప్రజలకు పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలోని అధికారులు, సిబ్బందితో పాటు, మున్సిపాలిటీలు, మండల పరిషత్ కార్యాలయాల్లో కూడా మట్టి గణపతులను ప్రజలకు ఉచితంగా పంపిణీ చేసేందుకు అందుబాటులో ఉంచుతున్నట్టు వివరించారు. ప్రజలు మట్టి గణపతులను పూజించి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) శ్రీనివాస్‌రెడ్డి, సిపిఓ రాజారామ్, జెడ్పి సీఈఓ చందర్ నాయక్, డిపిఓ శ్రీనివాస్, డిడబ్ల్యుఓ బావయ్య, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ భద్రత పాటించాలి

- డీఈ విజయ సారధి

నవతెలంగాణ-లింగంపేట్

వర్షాకాలంలో ప్రజలు విద్యుత్ వాడకంలో భద్రతను పాటించాలని విద్యుత్ శాఖ డీఈ విజయసారథి సూచించారు. గురువారం మండల కేంద్రంలోని సబ్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యుత్ సిబ్బందికి విద్యుత్ సరఫరాలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. గృహ వినియోగదారులకు, రైతులకు విద్యుత్ వాడకంలో భద్రతలు పాటించే విధంగా గ్రామాల్లో అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. తడిసిన చేతులతో స్టార్టర్లను మోటార్లను ముట్టవద్దని సూచించారు. విద్యుత్ వైర్లకు చెట్ల కొమ్మలు తగిలితే వెంటనే సంబంధిత విద్యుత్‌శాఖ అధికారులకు సమాచారం అందించాలని ఆయన సూచించారు. గృహ వినియోగదారులు ఇంట్లో విద్యుత్ బోర్డును తడిసిన చేతులతో ముడితే ప్రమాదాలకు గురవుతారని తెలిపారు. కరెంట్ వస్తువులకు చిన్నపిల్లలను దూరంగా ఉంచాలన్నారు. ఉరుములు మెరుపులు సంభవించినప్పుడు డిష్ కనెక్షన్‌ను వెంటనే తొలగించాలని సూచించారు. ప్రజల ప్రమాదంగా ఉండాలని గ్రామాల్లో ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్‌శాఖ ఏఈలు సాయినాథ్, హరీష్, తిరుపతిరెడ్డి, టెక్నికల్ డిఈ ప్రభాకర్‌రావు, అశోక్, కిష్టయ్య సిబ్బంది ఉన్నారు.



మాట్లాడుతున్న డీఈ విజయ సారధి

బోధన్ సబ్ కలెక్టర్‌గా వికాస్ మహతో బాధ్యతలు



సబ్ కలెక్టర్‌కు స్వాగతం పలికిన ఆర్డీఓ రాజేశ్వర్

నవతెలంగాణ-బోధన్

బోధన్ సబ్ కలెక్టర్‌గా వికాస్ మహతో గురువారం బాధ్యతలు చేపట్టారు. ఆయనకు ఆర్డీఓ అంబదాస్ రాజేశ్వర్ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. వికాస్ మహతో జార్ఖండ్‌క్ చెందిన 2022 బ్యాచ్ ఐఏఎస్ అధికారి. అసిస్టెంట్ ట్రైనీగా ఆయన ఆదిలాబాద్ జిల్లాలో పనిచేశారు. అనంతరం ఢిల్లీలో గిరిజన సంక్షేమ శాఖలో విధులు నిర్వహించారు. బోధన్‌లో మొదటిసారిగా సబ్ కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు. బోధన్ ఆర్డీఓగా ఇటీవల బదిలీ అయిన అంబాదాస్ రాజేశ్వర్ నుంచి సబ్ కలెక్టర్‌గా బాధ్యతలు తీసుకున్నారు. బోధన్‌కు వచ్చిన సబ్ కలెక్టర్ వికాస్ మహతోకు ఉద్యోగులు ఘనంగా స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. బోధన్ తహసిల్దార్ విఠల్‌తో పాటు ఆయా మండలాల అధికారులు సబ్ కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఇందుప్రియ

పండుగలు శాంతియుతంగా జరుపుకోవాలి

- మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి

నవతెలంగాణ-కామారెడ్డి

గణేశ్, మిలాద్ ఉన్ నబీ పండుగలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కామారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్‌రెడ్డి పట్టణ ప్రజలను కోరారు. గురువారం మున్సిపాలిటీ కార్యాలయంలో శాంతి కమిటీ సమావేశంలో మున్సిపల్, రెవిన్యూ, పోలీస్, ఇరిగేషన్, ట్రాన్స్‌కో, ఫైర్ తదితర శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. కామారెడ్డి పట్టణంలో ఉత్సవాలకు పెట్టింది పేరని, ఈ సంవత్సరం సైతం ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా నిర్వహించుకోవాలన్నారు. గణేశ్ మండపాల వద్ద ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని మండప నిర్వాహకులకు సూచించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. వినాయక మండపాల ఏర్పాటుకు అనుమతుల విషయంలో సమాచారం అందించాలన్నారు. వినాయక చవితి నిమజ్జనం వరకు పోలీస్ బందోబస్తు పక్కాగా ఏర్పాటు చేయాలన్నారు. నిమజ్జన ప్రాంతాల్లో విద్యుత్, ఫైర్, అంబులెన్స్ ఇతర సౌకర్యాలు కల్పించనున్నట్టు వివరించారు. ఇదే సమయంలో మిలాద్-ఉన్-నబీ పండుగ కూడా ఉంటుందని, అధికారులు మతపెద్దలు పరస్పర అవగాహన సహకారంతో ముందుకు వెళ్లాలన్నారు. కార్యక్రమంలో జిల్లా పోలీస్, రెవెన్యూ, విద్యుత్, మున్సిపల్ అధికారులు కామారెడ్డి పట్టణ కౌన్సిలర్లు, పాత శివ కృష్ణమూర్తి, అనూష, ప్రసన్న, చాట్ల వంశీకృష్ణ, మోటూరి శ్రీకాంత్, అంజల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డంపింగ్‌యార్డ్‌లో మౌలిక సౌకర్యాలు కల్పించాలి

- అధికారులను ఆదేశించిన అదనపు కలెక్టర్ అంకిత్

నవతెలంగాణ-ఎడపల్లి

మండల కేంద్రానికి సమీపంలో నిర్మించిన డంపింగ్ యార్డ్‌లో సౌకర్యాలు లేకపోవడమే కాకుండా పక్కనే చెత్తాచెదారం ఉండడం వల్ల కంపు కొడుతుందని, అధికారులు సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అదనపు కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. గురువారం మండల కేంద్రానికి సమీపంలోని డంపింగ్‌యార్డును ఆయన పరిశీలించారు. డంపింగ్ యార్డ్ నిర్మాణం చేపట్టినప్పటికీ అందులో సౌకర్యం లేకపోవడం ఏమిటని అధికారులను ఆయన ప్రశ్నించారు. ఊరంతా చెత్తాచెదారాన్ని తీసుకువచ్చి డంపింగ్ యార్డ్‌లో వివిధ భాగాలు వేయల్సి ఉండగా ఎందుకు ఏర్పాటు చేసి వేయడం లేదని అధికారుల పనితీరుపై ఆయన అసంతృప్తి చేశారు. ప్రస్తుతం ఉన్న డంపింగ్ యార్డ్ మెరుగుపడాలంటే పక్కనే మరో సుమారు మూడు లక్షల రూపాయల డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేసేందుకు అధికారులు ప్రణాళికను తయారుచేసి తమకు నివేదించాలని ఆయన అధికారులను సూచించారు. జిల్లా స్థాయి సంబంధిత అధికారులు వస్తేనే పనులు చేపడతారా.. అధికారులు రానిపక్షంలో పనులు అలాగే ఉండిపోతాయా అని ఆయన అధికారులను ప్రశ్నించారు. ప్రజల క్షేమం కోసం రహదారిలోనూ శుభ్రంగా ఉంచి డంపింగ్ యార్డ్‌కు వచ్చే చెత్తాచెదారం ట్రాక్టర్‌కు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చూడాల్సిన బాధ్యత ఉందన్నారు. ప్రతి గ్రామంలో డంపింగ్ యార్డ్ వద్ద పాట్ బ్లీచింగ్ ఫౌడర్, దోమల నివారణకు పిచికారీ చేయించాలని ఆయన అధికారులను సూచించారు. వర్షం ప్రభావం వల్ల డంపింగ్ యార్డ్‌లోకి నీళ్లు వచ్చాయని అధికారులు ఆయన దృష్టికి తేవడంతో అదనపు కలెక్టర్ అంకిత్ మండల స్థాయి అధికారులకు పలు సలహాలు సూచనలను అందజేశారు. మరో డంపింగ్ యార్డ్ నిర్మాణానికి ఖర్చు అంచనా వేయాలని ఎంపీడీవో శంకర్, గ్రామపంచాయతీ కార్యదర్శి నాగరాజుకు ఆయన సూచించారు. అధికారులు కూలీలను ఏర్పాటు చేసే అక్కడ శుభ్రంగా ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట డిఆర్డిఏ పిడి సాయగౌడ్, ఎడపల్లి ఎంపీడీవో శంకర్ నాయక్, ఐకెపి ఎపిఎం సాయిలు, ఈజీఎస్ ఏపీవో శ్రీవాణి, గ్రామపంచాయతీ కార్యదర్శి నాగరాజు, గ్రామపంచాయతీ, ఉపాధి హామీ కార్యాలయాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



డంపింగ్‌యార్డును పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్



కూలిన ఇండ్లను పరిశీలిస్తున్న మాజీ జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్‌రెడ్డి

బాధితులకు అండగా నిలుస్తాం

- మాజీ జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్‌రెడ్డి

నవతెలంగాణ-రామారెడ్డి

వర్షాలకు పాక్షికంగా, పూర్తిగా నివాసపు ఇండ్లు కూలిపోయిన బాధితులకు కాంగ్రెస్ పార్టీ తరపున, అండగా ఉండి ప్రభుత్వం నుండి బాధితులందరికీ న్యాయం జరిగేలా కృషి చేస్తామని జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డితో కలిసి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఎస్సీ కాలనీ, తుర్కాశి కాలనీ, మద్దికుంటలో బాధితులను పరామర్శించి, బాసటగా నిలుస్తామని తెలిపారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్‌రావుతో బాధితులను చరవాణిలో మాట్లాడించి, ఇల్లు కోల్పోయిన వారికి కలెక్టర్‌తో మాట్లాడి న్యాయం చేస్తామని, ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో ప్రాధాన్యత కల్పిస్తామని ఎమ్మెల్యే తెలిపినట్లు వారు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీ కోసం పనిచేసిన కాంగ్రెస్ నాయకులను, కార్యకర్తలను గుర్తించిన నాడే క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం అవుతుందని అన్నారు. నమ్మిన ప్రజల కోసం, కార్యకర్తల కోసం 24 గంటలు అందుబాటులో ఉండి సేవ చేసుకుంటానని మోహన్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లక్ష్మా గౌడ్, కాంగ్రెస్ నాయకులు ప్రసాద్, నారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నామాల రవి, తూర్పు రాజు, బండి ప్రవీణ్, మహమ్మద్ అనీఫ్, సురేందర్, దుంపల బాలరాజు, పెండ్యాల నర్సారెడ్డి, పోతుల భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జొన్న రొట్టెపై సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రం


- యువ కళాకారుడు కర్రేవార్ పండరి ప్రతిభ

నవతెలంగాణ-మద్నూర్

సెప్టెంబర్ 5వ తేదీన సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మద్నూర్ మండల కేంద్రానికి చెందిన యువ కళాకారుడు కర్రేవార్ పండరి జొన్న రొట్టెపై సర్వేపల్లి రాధాకృష్ణ ముఖచిత్రాన్ని గీశారు. ఆ యువకుడు జొన్న రొట్టెపై గీసిన సర్వేపల్లి రాధాకృష్ణ ముఖ చిత్రాన్ని గీయడంపై ప్రతి ఒక్కరూ ఆ యువ కళాకారుడైన పండరిని అభినందిస్తున్నారు.



కళాకారుడు పండరి



జొన్న రొట్టెపై సర్వేపల్లి

రెండు గ్రామాల్లో హెల్త్ క్యాంప్

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

మండలంలోని తాండూర్, వదలపర్తి గ్రామాలలో హెల్త్ క్యాంప్ నిర్వహించినట్లు మెడికల్ ఆఫీసర్ సుజన్ కుమార్ తెలిపారు. తాండూర్ గ్రామంలో 89 మందికి, వదలపర్తిలో 76 మందికి చికిత్సలు నిర్వహించి మందులను పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ కాలబైరవ స్వామి ఆలయాన్ని దర్శించుకున్న మాజీ మున్సిపల్ కమిషనర్

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని ఇసన్నపల్లి (రామారెడ్డి)లో వెలిసిన శ్రీ కాలబైరవ స్వామి ఆలయాన్ని గురువారం జవహర్‌నగర్ మాజీ మున్సిపల్ కమిషనర్ తాజ్ మోహన్‌రెడ్డి దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ కమిటీ శాలువాతో సన్మానించి, స్వామివారి జ్ఞాపికను, తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆయన వెంట మాజీ జెడ్పిటిసి నారెడ్డి మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు మహేందర్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అంబా ఈ ప్రసాద్, నారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మహమ్మద్ అనీఫ్ తదితరులున్నారు.



మాజీ కమిషనర్‌కు సన్మానం

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి జైలు శిక్ష

నవతెలంగాణ-బోధన్

డ్రంక్ అండ్ డ్రైవ్ ఘటనలో బోధన్ కోర్టు ఒకరికి జరిమానాతో పాటు జైలు శిక్ష విధించిందని బోధన్ పట్టణ సీఐ వెంకటనారాయణ గురువారం తెలిపారు. మద్యం తాగి వాహనం నడిపిన వ్యక్తిని పట్టుకొని సెకండ్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఎదుట హాజరు పర్చగా న్యాయమూర్తి విచారణ చేసిన అనంతరం నిందితుడికి రెండు రోజుల జైలుశిక్షతో పాటు రూ.1000 జరిమానా విధించినట్లు సీఐ వెంకటనారాణయ తెలిపారు. వాహనదారులు మద్యం తాగి వాహనం నడిపినా, హెల్మెట్ లేకుండా వాహనం నడిపినా, సరైన ధ్రువపత్రాలు లేకుండా వాహనాలు నడిపిన చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని బోధన్ సీఐ వెంకటనారాయణ హెచ్చరించారు.

జాతీయ విపత్తుగా ప్రకటించాలి

- సీపీఐ(ఎం) కమిటీ సభ్యులు సురేష్ గొండ



నవతెలంగాణ-పిట్లం/మద్నూర్

తెలంగాణ రాష్ట్రాన్ని కేంద్ర ప్రభుత్వం జాతీయ విపత్తుగా ప్రకటించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సురేష్ గొండ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో కామారెడ్డి జిల్లాలోని పలు మండలాలలో పంట నష్టంతో పాటు ఆస్తి నష్టం జరిగిన దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం జాతీయ విపత్తుగా ప్రకటించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక అవగాహన సర్వేలో వరి, పత్తి, పెసర పంటలు వేల ఎకరాలలో నష్టం వాటిల్లినట్లు పేర్కొన్నదని తెలిపా రు. రాష్ట్రంలో జరిగిన నష్ట తీవ్రతను గుర్తించినట్లు జిల్లాలో కూడా నష్టపోయిన పంటలతో పాటు కూలిన నివాసపు పురాతన ఇండ్లను లెక్కల పరిగణలోకి తీసుకొని కూలిన ఇంటి యజమానికి ఐదు లక్షల నష్టపరిహారం చెల్లించాలని, నష్టపోయిన పంట పొలాలకు ఎకరాకు రూ.25వేలు చెల్లించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం కోరిన మేరకు ఆర్థిక సహాయం విడుదల చేయాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఆదర్శలో ఖాళీల భర్తీకి ఆహ్వానం

నవతెలంగాణ-నిజాంసాగర్

మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో పదవ తరగతిలో ఒక సీటు ఖాళీగా ఉందని పాఠశాల ప్రిన్సిపాల్ చంద్రకళ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు పాఠశాలకు వచ్చి దరఖాస్తు చేసుకుంటే ఎగ్జామ్ ద్వారా ఎంపిక చేస్తామని ఆమె అన్నారు. ఆసక్తి గల విద్యార్థులు 10 సెప్టెంబర్ వరకు పాఠశాలలో అప్లై చేసుకోవాలని ఆమె పేర్కొన్నారు. పరీక్ష తేదీ 12 సెప్టెంబర్‌న నిర్వహిస్తామని ఆమె తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
నిజామాబాద్
శుక్రవారం | సెప్టెంబర్ 06, 2024 | www.navatelangana.com

ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్‌కు సన్మానం

నవతెలంగాణ-కంఠేశ్వర్


సన్మానించినపలువురు

నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రతిమరాజ్‌కు ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణంలో జనరల్ మెడిసిన్ విభాగానికి చెందిన పీజీ విద్యార్థులు, జూడ విద్యార్థులు, పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా గురువారం సన్మానించారు. ఈ సందర్భంగా ప్రతిమరాజ్ మాట్లాడుతూ.. తనకు తన ఆస్పత్రి పీజీ విద్యార్థులు, జూడ విద్యార్థులు సన్మానించడం సంతోషకరంగా ఉందన్నారు. అలాగే తమకు విద్యాబుద్ధులు నేర్పిన తమ ఉపాధ్యాయులను ఈ సందర్భంగా గుర్తు చేశారు. కార్యక్రమంలో ఆస్పత్రిలో పనిచేసే డాక్టర్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంలో హెల్త్ క్యాంప్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి


పరీక్షలు చేస్తున్న వైద్యులు

మండలంలోని ఉప్లూర్‌లో భీంగల్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్, స్థానిక అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంలో హెల్త్ క్యాంపు గురువారం నిర్వహించారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రజలు సీజనల్ వ్యాధులకు గురయ్యే అవకాశం ఉన్నందున ఈ హెల్త్ క్యాంపు నిర్వహించారు. హెల్త్ క్యాంపులో ఆరోగ్య సిబ్బంది 65 మందికి బిపి, షుగర్, టైఫాయిడ్, మలేరియా తదితర ఆరోగ్య పరీక్షలు చేశారు. ఉచితంగా మందులను అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరేందర్, ఏఎన్ఎం అరుణ కుమారి, ఆశా కార్యకర్తలు తిరుమల, శాంత, శారద, వినీల, అంగన్వాడీ టీచర్ శోభ, ఆయమ్మ రేణుక, తదితరులు పాల్గొన్నారు.

రిహాబిలిటేషన్ సెంటర్‌ను సందర్శించిన మున్సిపల్ కమిషనర్

నవతెలంగాణ-కంఠేశ్వర్

జిల్లా కేంద్రంలోని గూపన్‌పల్లిలో ఏర్పాటుచేసిన రిహాబిలిటేషన్ సెంటర్‌ను మున్సిపల్ కమిషనర్ మకరంద్ బుధవారం రాత్రి సందర్శించారు. ఆ ప్రాంతంలో ఏర్పాటు చేసిన రిహాబిలిటేషన్ సెంటర్లో ఏర్పాటుపై పూర్తిగా వివరాలని తెలుసుకున్నారు. ఏమైనా అవసరాలు ఉంటే సంబంధిత సిబ్బందికి అధికారులకు సమాచారం వెంటనే చేరవేయాలని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది రిహాబిలిటేషన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ మహాలక్ష్మి పండుగ

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని కొలిప్యాక్ గ్రామంలో శ్రీ మహాలక్ష్మి దేవి ఆలయంలో భక్తి శ్రద్ధాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఊరి పొలిమేరలో ఉన్న శ్రీ మహాలక్ష్మి ఆషాడం మాసం పండుగ గ్రామ ప్రజలంతా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పాడి పశువులు బాగుండాలని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, చెరువులు, కుంటలు నిండాలని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆత్మకూరు గంగుబాలయ్య, మాజీ ఎంపీపీ ఢీకొండ హరిత, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు ఢీకొండ శ్రీనివాస్, గ్రామ సోషల్ మీడియా వారియర్ అజయ్, వీడిసి సభ్యులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు క్రీడా దుస్తులు, సామాగ్రి వితరణ

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని కొన సముందర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు స్థానిక అమ్మ ఒడి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్ క్రీడా దుస్తులు, క్రీడ సామాగ్రి వితరణ చేశారు. గురువారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో క్రీడ దుస్తులను, సామాగ్రిని ఆకుల శ్రీనివాస్ వ్యక్తిగతంగా పాఠశాలకు అందజేశారు. పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం క్రీడా దుస్తులు, క్రీడా సామాగ్రి వితరణ చేసిన దాత అమ్మ ఒడి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్‌కు విద్యార్థులు, పాఠశాల తరపున పాఠశాల ప్రధానోపాధ్యాయులు బద్రి మధుపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు బి.రమేష్‌గౌడ్ కతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బద్రి మధుపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు బి.రమేష్ గౌడ్, గ్రామ అభివద్ధి కమిటీ అధ్యక్షులు కంది సాయన్న, అమ్మ ఒడి స్వచ్ఛంద సంస్థ సభ్యులు ఏశాల రమేష్, సంజీవ్, అనుదీప్ శర్మ, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

సుద్దపల్లి గురుకులంలో ఖాళీ సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

మండలంలోని సుద్దపల్లి తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ఖాళీ సీట్లను భర్తీ చేయడానికి స్పాట్ కౌన్సిలింగ్‌ను శుక్రవారం ఉదయం 10గంటల నుంచి 11గంటల వరకు నిర్వహిస్తున్నమని కళాశాల ప్రిన్సిపాల్ నళిని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపిసిలో ఎస్సీ1, బైపిసిలో ఎస్సీ1, ఖాళీలు ఉన్నాయని తెలిపారు. కౌన్సిలింగ్‌కి హాజరయ్యే విద్యార్థినులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్‌లతో హాజరు కావాలని, సుద్దపల్లి కళాశాల ప్రిన్సిపల్ నళిని వివరించారు. మరిన్ని వివరాలకు ఈ నెంబర్‌ను 9704550266 సంప్రదించాలని సూచించారు.

రామడుగు ప్రాజెక్టు కాలువ మరమత్తులకు 22లక్షలతో ప్రతిపాదన



నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

రామడుగు ప్రాజెక్టు ఎడమ కాలువ, కుడి కాలువ మరమ్మత్తులకు రూ.22లక్షలతో ప్రతిపాదనలు పంపినట్లు ఎమ్మెల్యే భూపతిరెడ్డి తెలిపారని కలిగోట్ గ్రామ నాయకులు శ్రీనివాస్ తెలిపారు. ఎమ్మెల్యే భూపతిరెడ్డి రామడుగు ప్రాజెక్ట్ సందర్శనకు గురువారం రాగా ఆయన్ను కలిశామన్నారు. ఎండాకాలంలో మరమతులు చేస్తానని చెప్పారని అన్నారు. కార్యక్రమంలో వీడీసీ సభ్యులు, కాంగ్రెస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ


చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం పరిధిలోని అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని (చెక్కులు) అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 61 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం ధన్‌పాల్ మాట్లాడుతూ.. తెలంగాణలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత తన కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్న వారిలో 61 మందికి, రూ.17,72,000 రూపాయలు విడతగా చెక్కులు వచ్చాయన్నారు. ఎలాంటి పైరవీలు లేకుండా దరఖాస్తు చేసుకునే వారు నేరుగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అన్ని పత్రాలు అందజేస్తే సాధ్యమైనంత వరకు ప్రభుత్వం నుంచి, ముఖ్య మంత్రి సహాయ నిధి సాయం అందేలా తన వంతు ప్రయత్నం చేస్తానన్నారు. లబ్దిదారులకు భారం కాకుండా చెక్కుల జారీ విషయంలో జాప్యం జరగకుండా అప్లై చేసుసుకున్న నెలలోపు వచ్చేల ప్రభుత్వం దష్టికి తీసుకెళ్తామని అలాగే లబ్దిదారులకు అప్లై చేసుకున్న మొత్తంలో 50శాతం విడుదల చేయాలని డిమాండ్ చేసారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఇండోర్ స్టేడియంకు శంకుస్థాపన చేస్తాం

- ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ
- గ్రౌండ్ పరిశీలన

నవతెలంగాణ-కంఠేశ్వర్

జిల్లా ఒలంపిక్ సంఘం ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ పాల్గొని అధికారులతో కలిసి గ్రౌండ్‌ను గురువారం పరిశీలించారు. త్వరలో నిజామాబాద్ పట్టణంలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా 8 ట్రాక్‌లతో స్టేడియం ఏర్పాటుతో పాటు ఇండోర్ స్టేడియంకు శంకుస్థాపన చేస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. నిజామాబాద్ పట్టణ నడిబొడ్డులో ఉన్న క్రీడా ప్రాంగణ స్థలాన్ని గత ప్రభుత్వం ప్రైవేటు వ్యక్తులకు అమ్మివేయాలని చూసింది. ఎందరో పోరాటం చేసి ధర్నాలు చేసి ప్రభుత్వంతో కొట్లాడి స్థలాన్ని అమ్మకుండా ఆపారు. మీ పోరాట ఫలితంగా ఈరోజు స్టేడియం, ఇండోర్ స్టేడియం నిర్మాణం చేసుకుందాం అని తెలియజేశారు. తెలంగాణ ప్రభుత్వం హకీంపేట్‌లో 200 ఎకరాల్లో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించిందన్నారు. మీరు విశ్వ క్రీడల్లో ఛాంపియన్‌గా నిలిచే అవకాశం తెలంగాణ ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు. ఒలంపిక్స్ వంటి విశ్వవేదిక క్రీడల్లో మన దేశానికి పెద్దగా పతకాలు రావటం లేదని, ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని అన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ఫ్యూచర్ సిటీ (ఫోర్త్ సిటీ)లో నిర్మించే స్పోర్ట్స్ హబ్‌లో దీన్ని ఏర్పాటు చేయాలని చూస్తున్నదని తెలిపారు. దాదాపు 12 వివిధ క్రీడల అకాడమీలను ఇక్కడే పెట్టాలని భావిస్తుందని, వీటిలో అంతర్జాతీయ స్థాయి అధునాతన మౌలిక సదుపాయాలు ఉంటాయని, ఈ స్పోర్ట్స్‌హబ్‌లో స్పోర్ట్స్ సైన్స్ సెంటర్, స్పోర్ట్స్ మెడిసిన్ సెంటర్ కూడా ఉండేలా ఏర్పాట్లు చేయనున్నారని తెలిపారు. ఒలంపిక్ స్థాయిలో శిక్షణ ఇచ్చి దేశంలోనే నిజామాబాద్‌కు ప్రత్యేక స్థానంలో నిలుపుదాం అన్నారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సిబ్బంది, ఒలంపిక్ అసోసియేషన్ సభ్యులు, నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.


అరుంధతి నగర్‌లో పర్యటించిన ప్రభుత్వ సలహాదారు..

నిజామాబాద్ పట్టణంలోని అరుంధతి నగర్ (దుబ్బ)లో ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ పర్యటించారు. ఈ సందర్భంగా మొదట ఎస్సీ మాల సంఘం కమ్యూనిటీ హాల్, ఎస్సీ మాల (మహారాష్ట్రియన్) కమ్యూనిటీ హాల్, ఎస్సీ మాదిగ కమ్యూనిటీ హాల్‌ను సందర్శించి మౌలిక సదుపాయాల కొరకు నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. మైనార్టీ కమ్యూనిటీ హాల్‌కి రూ.5లక్షల మంజూరు చేశారు. కార్యక్రమంలో ప్రజలతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కుల సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కబ్జా దారులు జాగ్రత్త

- హైడ్రా నిజామాబాద్‌కు రానుంది
- బీఆర్ఎస్ హయాంలోనే కబ్జాలు
- రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి
- రామడుగు ప్రాజెక్టులో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-ధర్పల్లి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి

రాష్ట్రంలో భారీవర్షాలతో మూడు జిల్లాల్లో భారీగా నష్టం జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వం నష్ట నివారణ చర్యలు ముమ్మరం చేస్తుందని, ముఖ్యమంత్రి కేంద్రానికి సహాయానికి నివేదిక అందించడం జరిగిందని, రాష్ట్ర ప్రజలు 8 మంది బీజేపీ ఎంపీలను గెలిపిస్తే ఏంచేస్తున్నారని ప్రశ్నించారు. గురువారం మండలంలోని రామడుగు గ్రామంలోని ప్రాజెక్టును పరిశీలించారు. అనంతరం గంగమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో వర్షాలు అతిగా కురిసి సుమారు 10 వేల కోట్లు నష్టం వాటిల్లి ప్రజలకు అనేక ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే కేటీఆర్ అమెరికాలో ఉన్నాడని విమర్శించారు. చిన్న చిన్న సమస్యలు వస్తే రోడ్లపైకి వచ్చే కేటీఆర్ రాష్ట్ర ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే అమెరికాలో తలదాచుకోవడం ఏమిటని ప్రశ్నించారు. బీజేపీ పార్టీకి నమ్మి రాష్ట్ర ప్రజలు 8 మందికి ఎంపిలను చేస్తే ఓట్లేసిన ప్రజలకు మీరు చేసిందేముందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

మోడీని రాష్ట్రానికి రప్పించి, నష్టపోయిన రాష్ట్ర ప్రజలకు బాసటగా నిలవండని అన్నారు. రాజకీయాలకు ఇది సమయం కాదని రాష్ట్ర ప్రజలకు ప్రతి ఒక్కరూ సహాయం చేసే అవసరం ఎంతైనా ఉందని అన్నారు. మన జిల్లాలో పంట నష్టం పెద్దగా జరగలేదని, ఐనప్పటికీ అధికారులు నివేదిక తయారు చేస్తున్నారు. నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం రేవంత్ ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. రుణమాఫీ తప్పకుండ చేస్తామని రైతులు ఎవరు అధైర్య పడవద్దన్నారు. ప్రతిపక్షాల కాళ్ళ బొల్లి మాటలు నమ్మవద్దని, రైతులకు ఆదుకునేది కాంగ్రెస్ పార్టీయే అని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎక్కువ కబ్జాలు ఎదురైయ్యాయని, కబ్జాదారులు జాగ్రత్త ఇక హైడ్రా నిజామాబాద్‌కు వస్తుందని వెల్లడించారు. కాంగ్రెస్ నాయకులు ప్రతి ఒక్కరూ ప్రజలకు మేలు చేసే పనులు చేపట్టాలని అన్నారు. రానున్న మరో పది సంవత్సరాలు రాష్ట్రంలో ఉండేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని తెలిపారు. రైతుల ప్రతి ఎక్కటానికి నీరు అందించి ఆదుకుంటామని అన్నారు. అనంతరం సిరికొండ వెళ్తూ ధర్పల్లి మండలకేంద్రంలోని ఊర చెరువును సందర్శించి పారుతున్న అలుగును పరిశీలించి అక్కడి రైతులతో ముచ్చటించి, చెరువు వద్ద ప్రత్యేక పూజలు చేసి చెరువులో తెప్పను వదిలారు. కార్యక్రమంలో అయన వెంట జిల్లా నాయకులు ముప్ప గంగారెడ్డి, శేఖర్‌గౌడ్, మండల అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాలరాజ్, సొసైటీ చేర్మెన్ మల్లికార్జున్, నాయకులు మనోహర్‌రెడ్డి, చెలిమెల శ్రీనివాస్, రామడుగు మహేందర్, చెలిమెల నర్సయ్య, పుప్పాల సుభాష్, మిట్టపల్లి గంగారెడ్డి, లోక్కిడి రాములు, తహసీల్దార్ బండారి మాలతీ, ఎంపిడిఓ బాలకష్ణ, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని పలు గ్రామాల్లో కుటుంబ సభ్యులను కోల్పోయిన పలువురు ఆత్మీయులను, ఇతరులను మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి గురువారం పరామర్శించారు. కోన సముందర్ గ్రామానికి చెందిన సీనియర్ పార్టీ నాయకురాలు యమున ఇటీవల అనారోగ్యంతో కాలం చేయడంతో వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు. మండల కేంద్రానికి చెందిన భామని రాజన్న మనుమరాలు కాలం చేయడంతో ఆయనను, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇటీవల ఆస్ట్రేలియా నుంచి తిరిగి వచ్చిన మండల కేంద్రానికి చెందిన యువకుడు సుంకేట రవి రోడ్డు ప్రమాదంలో మతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మండలంలోని ఉప్లూర్ గ్రామానికి చెందిన ఉట్నూర్ రవిగౌడ్ తల్లి కాలు ఫాక్చర్ కావడంతో ఆస్పత్రి వైద్యం చేయించుకుని ప్రస్తుతం ఇంటి వద్ద కోల్కుంటుంది. వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును రవిగౌడ్‌ను అడిగి తెలుసుకున్నారు. ఏర్గట్ల మండలం తాళ్ల రాంపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు అశోక్ యాదవ్ తల్లి కాలం చేయడంతో కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ఏర్గట్ల: మండలంలోని తాళ్ళ రాంపూర్ గ్రామానికి చెందిన అశోక్ యాదవ్ తల్లి భూమవ్వ ఇటీవలే మరణించడంతో బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఇందులో భాగంగా బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు పూర్ణానందం, మాజీ ఎంపీపీ ఉపేందర్‌రెడ్డి, తాళ్ళ రాంపూర్ మాజీ సర్పంచ్ భాను ప్రసాద్, ఏర్గట్ల మాజీ ఎంపీటీసీ జక్కని మధుసూదన్, బీఆర్ఎస్ నాయకులు అంజిరెడ్డి, బోనగిరి రమేష్, ఇట్టెడి రాజు, నర్సయ్య, నరేష్, పాల్గొన్నారు.

మహతి ఆశ్రమాన్ని సందర్శించిన విద్యార్థులు

నవతెలంగాణ-బాల్కొండ

ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా మండల కేంద్రంలోని మహతి ఆశ్రమాన్ని కష్ణవేణి ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా మహతి ఆశ్రమంలో నివసిస్తున్న 37 మంది అనాథ పిల్లలను విద్యార్థులు ఆప్యాయంగా పలకరించి వారికి నిత్యావసర సరుకులను అందించారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఉన్న గోశాలను విద్యార్థులు తిలకించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ విజయ్ కర్తన్, పాఠశాల పర్యవేక్షకులు బీ.రాజేందర్, మహతి ఆశ్రమ అధ్యక్షులు డీ.నిర్మల, సంయుక్త కార్యదర్శి నరేష్‌కుమార్, కోశాధికారి ఏ.స్వరూప, సిబ్బంది సవిత, సుభాషిణి, గంగోత్రి, ఎర్రన్న పాల్గొన్నారు.

డబ్బు బ్యాగును అప్పగించిన రైల్వే పోలీసులు


బ్యాగును అప్పగిస్తున్న పోలీసులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక ప్రయాణికుడు డబ్బుతో ఉన్న బ్యాగును రైల్వే పోలీసులు పట్టుకుని గురువారం అందజేశారు. రైల్వే ఎస్సై సాయిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ప్రయాణికుడు శ్రీధర్‌రెడ్డి బుధవారం కడప నుంచి రాయలసీమ ఎక్స్‌ప్రెస్‌లో హైదరాబాద్ బయలుదేరాడు. ఆయన గురువారం ఉదయం 7గంటలకు బేగంపేట్ రైల్వే స్టేషన్‌లో దిగారు. అయితే రూ.2.20 లక్షలతో ఉన్న బ్యాగును ట్రైన్‌లో మర్చిపోయాడు. రైలు దిగాక ఈ విషయాన్ని గమనించిన ఆయన రైల్వే పోలీసులను సంప్రదించాడు. దీంతో రైల్వే పోలీసులు బ్యాగును స్వాధీనం చేసుకొని తిరిగి అతడికి అప్పగించారు. కార్యక్రమంలో రైల్వే పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.

సైన్ బోర్డులు ఏర్పాటు చేయండి

- ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి సూచన
- కోతకు గురైన రోడ్డు, కల్వర్టును పరిశీలించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి


కోతకు గురైన రోడ్డును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి పోలీసులకు సూచించారు. కమ్మర్‌పల్లి నుంచి ఉప్లూర్ వెళ్లే దారిలో వరద కాలువ సమీపంలో బీటీ రోడ్డు, కల్వర్టు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కోతకు గురైన విషయం తెలిసిందే.. కోతకు గురైన బీటీ రోడ్డు, కల్వర్టును మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి గురువారం పరిశీలించారు. బీటి రోడ్డు పెద్ద ఎత్తున కోతకు గురై ప్రమాదకరంగా మారినందున ప్రజలకు, వాహనదారులకు ఇబ్బంది కలగకుండా చూడాలని తెలిపారు. రోడ్డు మరమ్మతుల కొరకు రహదారులు, భవనాల శాఖ అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. ప్రజలకు ఎలాంటి ప్రమాదం జరక్కముందే కోతకు గురైన బీటీ రోడ్డుకు, కల్వర్టుకు మరమ్మత్తులు చేపట్టాలని అధికారులకు సూచించారు. వర్షాలు కురిసిన ప్రతిసారి ఈ పరిస్థితి ఏర్పడుతుందని స్థానిక బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే దష్టికి తీసుకుపోయారు. శాశ్వత చర్యలు చేపట్టేలా అధికారులతో మాట్లాడి కల్వర్టు బ్రిడ్జికి నిధులు మంజూరు చేయించాలని కోరారు.

డెంగ్యూ కేసున్న చోట సర్వే చేయాలి

- డాక్టర్ సంతోష్ కుమార్

నవతెలంగాణ-డిచ్‌పల్లి


మాట్లాడుతున్న డాక్టర్ సంతోష్ కుమార్

ప్రతి సీజన్లో వ్యాధుల పట్ల అప్రమత్తగా ఉండాలని డెంగ్యూ వ్యాధి విస్తరిస్తున్న సమయంలో ప్రతి కేసును ఇంటి చుట్టూ 50 ఇండ్లలో జ్వరం సర్వే చేయాలని డాక్టర్ సంతోష్ కుమార్ తెలిపారు. గురువారం ఇందల్‌వాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశ కార్యకర్తల నెలవారి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైద్యాధికారి డాక్టర్ సంతోష్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ.. సీజన్లో వ్యాధుల పట్ల అప్రమత్తగా ఉండాలని తెలిపారు.

డెంగ్యూ జ్వరం వచ్చిన గ్రామంలో మెడికల్ క్యాంపు వేయాలని ఆదేశించారు. అతి పెద్ద నీటి నిలువలను తొలగించడానికి స్థానిక గ్రామ కార్యదర్శి వెంటనే నివేదిక ఇవ్వాలని సూచించారు. అసంక్రమిత వ్యాధులైనా హైపర్ టెన్షన్, డయాబెటిక్ వ్యాధిగ్రస్తులను క్యాంపులు వేసి కొత్త వారిని గుర్తించాలని తెలిపారు. గర్భిణీ స్త్రీలను 12 వారాల లోపు నమోదు చేయించాలని ఇంటింటికి తిరిగి గర్భిణీ నమోదు సంఖ్యను పెంచాలని టీబి అనగా క్షయవ్యాధిని అరికట్టడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి వై.శంకర్, ఆరోగ్య పర్యవేక్షకులు, అక్బర్ అలీ, దేవపాల, ఎంఎల్‌హెచ్‌పిలు ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా గిరిజనుల తీజ్ వేడుకలు

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని స్కూల్‌తాండ, జగదాంబతండా, బట్టు తండాల్లో గురువారం గిరిజనులు తీజ్ పండుగను ఘనంగా నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో, గిరిజన సాంప్రదాయాలతో పెళ్ళికాని ఆడబిడ్డ తొమ్మిది రోజులు నియమ నిష్టలతో, పుట్ట మన్ను తెచ్చి, గోధుమ, శనగలను బుట్టలో పెంచుతూ, పిల్లాపాపలతో, ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో చల్లగా చూడాలని, గౌరీగౌరలను పూజించారు. 9వ రోజు గోధుమ బుట్టలను, తలపై ఎత్తుకొని, గిరిజన నృత్యాలతో, ప్రధాన వీధుల నుండి ఊరేగిస్తూ చెరువులో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.



తీజ్ వేడుకల్లో పాల్గొన్న యువతులు

నవతెలంగాణ

3

కామారెడ్డి

శుక్రవారం | సెప్టెంబర్ 06, 2024 | www.navatelangana.com

ఫీవర్ సర్వేను ప్రతి రోజూ చేపట్టాలి

డాక్టర్ అస్మా అఫ్షిన్

నవతెలంగాణ-సదాశివనగర్

ఫీవర్ సర్వేను ప్రతి రోజూ చేపట్టాలని డాక్టర్ అస్మా ఆఫ్షిన్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశ డే సందర్భంగా గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ.. ఆశాలు ప్రతి రోజూ ఫీవర్ సర్వే నిర్వహించాలని సూచించారు. వర్షాకాలం ముగిసేవరకూ ఆశాలు, సూపర్‌వైజర్స్, ఫీల్డ్‌స్టాప్ ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. ఫీవర్, డెంగ్యూ, మలేరియా లక్షణాలుంటే ప్రభుత్వ ఆసుపత్రికి పంపించాలని తెలిపారు. బి.సి.జి వాక్సిన్ సర్వేను రెండు వారాల్లో చేయాలని డి.యం.యచ్.ఓ ఆదేశాలు ఇచ్చినట్లు మెడికల్ ఆఫీసర్ తెలిపారు.



సమావేశంలో పాల్గొన్న వైద్యసిబ్బంది

గురువుల సేవలు వెలకట్టలేనివి

- ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం
- పలువురు టీచర్లకు ఘన సన్మానం

నవతెలంగాణ-విలేకరుల బృందం

విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుతున్న గురువుల సేవలు వెలకట్టలేనివని పలువురు కొనియాడారు. గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని పలు పాఠశాలల్లో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.

బోధన్ : పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (జేసీ)లో కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో ఘనంగా గురుపూజోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను శాలువ, పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ సునీల్, హెచ్ఎం బాలచంద్రం, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

పెంటాకలాన్ హైస్కూల్ లో ఘనంగా గురుపూజోత్సవం

మండలంలోని పెంటాకలాన్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు గురువారం ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు నిర్వహించారు. హెచ్ఎం అబ్బయ్య, ఉపాధ్యాయులను శాలువాతో సన్మానించారు.

మద్నూర్ : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేందర్ ఆధ్వర్యంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆర్ట్ టీచర్‌గా విధులు నిర్వహిస్తున్న బాస బాల్ కిషన్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఇందులో భాగంగా సన్మాన గ్రహీత భాస బాలకిషన్ బాదాం ఆకుపై సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రంను చెక్కి ఉపాధ్యాయుల అందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం..

సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి పురస్కరించుకొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్ద ఎక్లారాలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉన్నత పాఠశాల పెద్దఎక్లారా కాంప్లెక్స్ పరిధిలోని సీనియర్ ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నాగయ్య, ఉమాకాంత్, లక్ష్మీనారాయణ, శరణప్ప, సరిత, ప్రశాంతి, రాకేష్, విద్యార్థులు, పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం..

లింగంపేట్ : మండల కేంద్రంలోని మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల ఉపాధ్యాయులకు ఉపాధ్యాయుల దినోత్సవం పురసరించుకొని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల దినోత్సవం మైనార్టీ గురుకుల పాఠశాలలో ఘనంగా జరుపుకున్నారు. ప్రిన్సిపల్ వెంకట రాములు, ఉపాధ్యాయ బృందంను అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నారాగౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఫీయొద్దీన్, పట్టణ అధ్యక్షులు మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు దురిశట్టి అశోక్, రాజప్ప ప్రసాద్ గౌడ్, యూత్ అధ్యక్షులు రాజు, మం డల మైనార్టీ నాయకులు అర్షద్ ఇర్ఫాన్, సోషల్ మీడియా నాగేష్, రాజు, రమేష్, సాయి గౌడ్, సంగమేశ్వర్, పాల్గొన్నారు.

పోతంగల్ : మండలంలోని సోంపూర్ గ్రామంలో ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా ఎం.ఆర్.పి.ఎస్. బాన్సువాడ నియోజకవర్గం ఇంచార్జ్ సోంపూర్ పోచిరామ్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి యు.పి.ఎస్. సోంపూర్ పాఠశాల ఉపాధ్యాయులు, హెచ్.ఎం.శిరవేణి శంకర్, తోట గంగారామ్‌లను సన్మానించి, విద్యార్థిని, విద్యార్థులకు, స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా పాఠశాల మాజీ చైర్మన్ పవార్ మారుతి, కాంగ్రెస్ పార్టీ సోంపూర్, గ్రామ అధ్యక్షులు పవార్ అవుసాజీ, నాయకులు చాకురే చిన్న గంగాధర్, గ్రామ పెద్దలు పవార్ మారుతీ, దేవిదాస్, గ్రామ యువకులు కర్రే సాయినాథ్, పవార్ విట్టల్ రావు పాల్గొనారు.



నాగిరెడ్డిపేట్ : కేరళ టాలెంట్ స్కూల్‌లో ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థులు



ఎడపల్లి : స్వయం పాలన దినోత్సవంలో విద్యార్థులు

పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ

ఎడపల్లి : మండలంలోని ఎఆర్‌పి క్యాంప్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ ఆధ్వర్యంలో స్వయంపాలన దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి బోధించారు. అనంతరం ఉపాధ్యాయులకు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ ఆధ్వర్యంలో టీచింగ్, నాన్ టీచింగ్ ఉపాధ్యాయులకు శాలువాలతో ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ మాట్లాడారు. అంతకుముందుగా పాఠశాల బాల, బాలికలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో సురేందర్ సాయిలు, సురేందర్‌గౌడ్, స్రవంతి, రాజేశ్వర్, భూషణ్, గంగారాం, సౌజన్య రమేష్, అబ్బయ్య పాఠశాల బాల, బాలికలు, తదితరులు పాల్గొన్నారు.

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో...

కామారెడ్డి : ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్, విశిష్ట అతిథిగా అడిషనల్ కలెక్టర్ డి.శ్రీనివాస్‌రెడ్డిలు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ ఎం.రాజన్న సభకు అధ్యక్షత వహించారు. ప్రభుత్వ మెడికల్ కాలేజ్ ప్రభుత్వ డైరీ టెక్నాలజీ కాలేజ్, కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ, బిచ్కుంద డిగ్రీ కళాశాలల మొత్తం 21 మంది ప్రొఫెసర్లకు కలెక్టర్ చేతుల మీదుగా ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సన్మాన గ్రహీతలందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, విద్యార్థులను మంచి ప్రయోజకులుగా తయారు చేయాలని, స్వర్గీయ సర్వేపల్లి రాధాకృష్ణన్ మాజీ రాష్ట్రపతిని ఆదర్శంగా తీసుకోవాలని తెలియజేశారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రొఫెసర్లు అందరూ అంకితభావంతో పనిచేయాలని, మంచి విద్యార్థులుగా తీర్చిదిద్దాలని తెలియజేశారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ వైస్ చైర్మన్ నాగరాజు గౌడ్, స్టేట్ ఎమ్‌సి మెంబర్ సంజీవరెడ్డి, జిల్లా కార్యదర్శి రఘుకుమార్, జిల్లా కరస్పాండెంట్ డాక్టర్ పివి నరసింహం, జిల్లా హెల్త్ కోఆర్డినేటర్ డాక్టర్ విక్రమ్, డివిజన్ ప్రతినిధి రమేష్ రెడ్డి, రెడ్ క్రాస్ సభ్యులు, వివిధ ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అతిథులు, పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం..

నాగిరెడ్డిపేట్ : ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా మండల ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం నిర్వహించినట్లు పిఆర్టీయూ మండల అధ్యక్షుడు వాసుదేవరావు తెలిపారు. విద్యార్థులకు ఉత్తమ సేవలందించిన 9 మంది ఉపాధ్యాయులకు సన్మానం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీలతతో పాటు నరసింహారెడ్డి, రచ్చప్ప, జనార్ధన్, శ్వేత, శ్రీలత, సంపూర్ణ, రాధిక, జ్వాలాను సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈఓ వెంకటేశం, ఎంపీడీవో ప్రభాకర్‌చారి, మండల గెజిటెడ్ ఉపాధ్యాయులు వెంకటరామిరెడ్డి, జెడ్‌పిహెచ్ఎస్ గోపాల్‌పేట్ ప్రధానోపాధ్యాయులు వెంకటరాజు, పిఆర్‌టియు ప్రధాన కార్యదర్శి సుకుమార్, పిఆర్టియు తెలంగాణ అధ్యక్షులు రాము, ప్రధాన కార్యదర్శి సబాత్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నసురుల్లాబాద్ : ఉపాధ్యాయులు విద్యార్థుల తప్పులను సరిదిద్ది వారి జీవితాలను సన్మార్గంలో నడిపిస్తారని నసురుల్లాబాద్ పిఆర్‌టియు అధ్యక్షుడు గునికేరి హనుమాన్లు తెలిపారు. నసురుల్లాబాద్ మండల కేంద్రంలో ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో చదువులు చెప్పే ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

నాగిరెడ్డిపేట్ : మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

రెంజల్ : మండలంలోని దూపల్లి ప్రైమరీ, జిల్లా పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయులను మీకోసం మేము సేవా సంస్థ వ్యవస్థాపకులు రఘుపతి లక్ష్మణ్, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు సిహెచ్ బాబన్న శాలువాలు కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని వారు ఈ సన్మానానికి శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి గణేష్‌రావు, పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు వెంకటలక్ష్మి, పిఆర్టియు మండల అధ్యక్షులు సోమలింగంగౌడ్, ఉపాధ్యాయులు కృష్ణ, సాయన్న, రాజేశ్వర్, రాధా, సురేష్, లక్ష్మీ దేవమ్మ రాములు తదితరులు పాల్గొన్నారు.

రామారెడ్డి : మండలంలోని ఆయా పాఠశాలల్లో గురుపూజ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. రెడ్డిపేటలో మున్నూరు కాపు సాగర సంగం ఆధ్వర్యంలో జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించి పుష్పగుచ్చాలు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. గురువు లేని సమాజాన్ని ఊహించుకోలేమని, సమాజంలో గురువుల పాత్ర వెల కట్టలేనిదని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు సదర్ సంఘం అధ్యక్షులు నాయిని నర్సింలు, ఉపాధ్యక్షులు ఎంబేరి లింబాద్రి, ప్రధాన కార్యదర్శి గోపు నర్సింలు, సహాయ కార్యదర్శి లక్కాకుల నర్సింలు, కోశాధికారి శెట్టిపల్లి నారాయణ, సుల్ల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

రెంజల్ : మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకొని సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బలరాం, చెన్నప్ప, సురేష్, సుష్మ సంతోష్, అయేషా సుల్తానా, ఇర్ఫా నాజా, దాముల, సురేష్, జైనో లాబీన్, శ్రీనివాసులు, సుష్మా తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గురుపూజోత్సవం

సదాశివనగర్ : మండల కేంద్రంలోని రైతు వేదికలో గురుపూజోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కల్వరాల్ కాంప్లెక్స్ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. ఉత్నూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడారు సదాశివనగర్ మండలంలోని 28 మంది ఉపాధ్యాయులను సన్మానించి మెమోంటో అందించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ సంతోష్‌కుమార్, మండల విద్యాధికారి యోసఫ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల కామారెడ్డి (మర్కల్) నందు ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ సి.శోభారాణి మాట్లాడారు. తదనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులను సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఆర్.ఉదయిని, అకాడమిక్ కోఆర్డినేటర్ కె.వనజ, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

భిక్కనూర్ : పట్టణ కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలుర, బాలికల పాఠశాలలో, ప్రైవేటు విద్యా సంస్థలు సిద్ధార్థ విద్యాలయం, విజ్ఞాన్ హైస్కూల్, చైతన్య విద్యానికేతన్, సరస్వతి శిశుమందిర్, పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులను విద్యార్థులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల కరస్పాండెంట్లు సుధాకర్, విజయ భాస్కర్‌రెడ్డి, రేణు కుమార్, లక్ష్మణ్, ప్రిన్సిపాల్ శ్రీకాంత్, అశోక్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

గాంధారి : మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు శ్రీ రంగా వెంకటేశ్వర్‌గౌడ్ మాట్లాడారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన శ్రీ రాజ పండిత్, మల్లేష్‌ను ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.



రెంజల్‌లో..



గాంధారిలో..

పలువురు ఉపాధ్యాయులకు జిల్లా ఉత్తమ అవార్డు

- కలెక్టర్ చేతుల మీదుగా సన్మానం



అవార్డు అందుకుంటున్న ప్రధానోపాధ్యాయులు దామోదర్

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని ఐలాపూర్ ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న ప్రధానోపాధ్యాయులు దామోదర్, అలాగే గంగాధర్ లింగంపేట్, నర్సింలు ఐలాపూర్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికవడంతో గురువారం సమీకృత కలెక్టర్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ చేతుల మీదుగా శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమాజానికి మార్గదర్శకులు అన్నారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత అయిన దామోదర్ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాజు, అసిస్టెంట్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

నవతెలంగాణ-ఎడపల్లి

గర్భిణులు, బాలింతలు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని అంగన్వాడి ఉపాధ్యాయురాలు ఏకే తులసి అన్నారు. మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా ఈనెల 1వ తేదీ నుంచి అంగన్వాడీ కేంద్రాలలో పోషణ మాసోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.

రక్తదానం చేసిన జనసమితి నాయకులు

నవతెలంగాణ-కామారెడ్డి

ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం జన్మదినాన్ని పురస్కరించుకొని జనసమితి నాయకులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కుంబాల లక్ష్మణ్ యాదవ్ మాట్లాడుతూ.. తెలంగాణ జన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలోని రక్తనిధి కేంద్రంలో రక్తదానం చేసినట్టు తెలిపారు. కోదండరాం ఆయురారోగ్యాలతో ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, ఎల్లప్పుడు ప్రజాసేవలో, ప్రజాశ్రేయస్సు కోసం పోరాడాలని, మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జె.రజనీకాంత్, ఉపాధ్యక్షుడు పూల్‌సింగ్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నీల నాగరాజ్, ఆసుపత్రి టెక్నీషియన్ పోశెట్టి, నూర్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

గణపతి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి

- ఎడపల్లి మాజి సర్పంచ్
- బోధన్ సిడిసి మాజి చైర్మన్ శంకర నాయుడు



మాట్లాడుతున్న శంకర్‌నాయుడు

నవతెలంగాణ-ఎడపల్లి

గణపతి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఆనందంగా జరుపుకోవాలని ఎడపల్లి మాజీ సర్పంచ్, బోధన్ సిడిసి మాజీ చైర్మన్ శంకర్ నాయుడు ఆశాభావం వ్యక్తం చేశారు. అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు. గణపతి ప్రతిమను ప్రతిష్టాపించి, నిమజ్జనం చేసేంతవరకు యువకులు ఐక్యతగా ఉండి భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. నిమజ్జనం రోజున శోభయాత్ర సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం మండపం నిర్వాహకులు రాము ఏర్పాటు చేసుకున్న రూట్ మ్యాప్ ద్వారా శోభ యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు డల్ల సురేష్, మచ్కూరి గంగాధర్, పోచయ్య, గంగాధర్, అంబేద్కర్ యువజన సంఘం యువకులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

వైద్యవిద్యార్థి మృతికి కొవ్వొత్తులతో నివాళి

నవతెలంగాణ-బోధన్

కోల్‌కతా వైద్యకళాశాలలో వైద్య విద్యార్థిని మౌమితపై జరిగిన అత్యాచార ఘటనలో నిందితులను కఠినంగా శిక్షించాలని కోరుతూ బుధవారం రాత్రి భారత కార్మిక సంఘాల సమాఖ్య జాతీయ కమిటీ పిలుపు మేరకు ఐఎఫ్‌టీయూ, పీఓడబ్ల్యూ ఆధ్వర్యంలో బోధన్ పట్టణంలో కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టీయూ జిల్లా కోశాధికారి దాల్మల్కా పోశెట్టి, ఎన్.రమాదేవి మాట్లాడుతూ.. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా ఉండే విధంగా సుప్రీంకోర్టు కఠిన శిక్షలు విధించాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జి.లక్ష్మి, జి.రాజమణి, జి.సుశీల, సత్యమణి, లక్ష్మీబాయి తదితరులు పాల్గొన్నారు.

బిజెపి సీనియర్ నాయకులు రమేష్‌సేట్ మృతి

నవతెలంగాణ-మద్నూర్

మండల కేంద్రానికి చెందిన బిజెపి పార్టీ సీనియర్ నాయకులు రమేష్ సెట్ తమ్మేవార్ గురువారం సాయంత్రం అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. ఆయన మృతి పట్ల బీజేపీ పార్టీ మండల శాఖ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.

లింగంపేట్ మండల ప్రత్యేక అధికారిగా సురేందర్

నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట్ మండల ప్రత్యేక అధికారిగా సురేందర్ గురువారం బాధ్యతలను చేపట్టారు. లింగంపేట మండల ప్రత్యేక అధికారిగా పనిచేసిన జిల్లా విద్యాధికారి రాజు గత కొన్ని నెలలుగా మండల ప్రత్యేక అధికారి పనిచేశారు. ఆయనకు బాధ్యతలు అప్పగించడంతో ఆయన స్థానంలో జిల్లా డిఆర్‌డిఓ సురేందర్‌ను మండల ప్రత్యేక అధికారిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం గురువారం బాధ్యతలను చేపట్టారు. నూతనంగా మండల ప్రత్యేక అధికారిగా వచ్చిన సురేందర్‌కు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరేష్, ఎంఆర్ఓ నరేందర్, ఏపీఎం శ్రీనివాస్ ఆయా శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని జ్యోతిరావుపూలే బాలుర గురుకుల పాఠశాలలో విద్యార్థులకు గురువారం వైద్య పరీక్షలు నిర్వహించినట్టు మండల వైద్యాధికారి హిమబిందు తెలిపారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు 359 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించినట్టు వివరించారు. ఇందులో 120మంది విద్యార్థులకు మందులు పంపిణీ చేశామన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత గురించి వివరించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఫరీదా, రాజమణి, ఆశావర్కర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శాంతియుత వాతావరణంలో వినాయక చవితి జరుపుకోవాలి

- సిఐ సత్యనారాయణగౌడ్

నవతెలంగాణ-నసురుల్లాబాద్

గణేష్ మండపాల నిర్వాహకులు వినాయకచవితి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా నిర్వహించుకోవాలని బాన్సువాడ రూరల్ సీఐ సత్యనారాయణగౌడ్ అన్నారు. మంగళవారం నసురుల్లాబాద్ మండల కేంద్రంలోని మండల సమీకృత సముదాయ భవనంలో శాంతి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ సత్యనారాయణ మాట్లాడుతూ.. గణేష్ మండపాల నిర్వహకులు ఆన్‌లైన్ లింక్ ద్వారా విగ్రహాల ఏర్పాటుకు దరఖాస్తు చేసుకుని అనుమతి తీసుకోవాలన్నారు. ఆన్‌లైన్ అనుమతి తీసుకుంటే భద్రత కల్పించడం సులువు అవుతుందన్నారు. భిన్నత్వంలో ఏకత్వంలో పండుగలు జరుపుకోవడం మన సంప్రదాయమని తెలిపారు. వీరి వెంట స్థానిక తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, డిప్యూటీ తహసీల్దార్ భావయ్య, ఆర్ఐ హనుమాన్లు, ఇంచార్జ్ ఎంపీడీవో సూర్యకాంత్, స్థానిక ఏఎస్ఐ పటేల్ వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

రెడ్ల ఆత్మీయ సమ్మేళనానికి రావాలని ఆహ్వాన పత్రిక

నవతెలంగాణ-రామారెడ్డి

జిల్లా కేంద్రంలో నిర్వహించే రెడ్ల ఆత్మీయ సమ్మేళనం ఆహ్వాన పత్రికను మండలంలోని ఆయా గ్రామాల రెడ్డి సంఘాలకు జిల్లా బాధ్యులు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి కొలిమి రాజ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. రాజా బహద్దూర్ వెంకటరామిరెడ్డి విద్యా పరిషత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని లక్ష్మీదేవి గార్డెన్‌లో ఈనెల 15 ఆదివారం నిర్వహించే ఆత్మీయ సమ్మేళనానికి విచ్చేసి, జిల్లా కేంద్రంలో చేపట్టే పాఠశాల, హాస్టల్ నిర్మాణంలో భవిష్యత్తు కొరకు సూచనలు, సలహాలు ఇచ్చి భాగస్వాములు కావాలని కోరారు. పేద కుటుంబాల పిల్లల విద్యా భవిష్యత్తు కోసమే ఇలాంటి కార్యక్రమాలు చేపట్టామని, ప్రతి ఒక్కరూ భాగస్వామ్య కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ కొప్పుల గంగారెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ పోతుల లింగారెడ్డి, కార్యవర్గ సభ్యులు ఆల సంతోష్‌రెడ్డి, మాజీ జెడ్పిటిసి నారెడ్డి మోహన్‌రెడ్డి, జవహర్‌నగర్ మున్సిపల్ మాజీ కమిషనర్ తాజ్ మోహన్‌రెడ్డి, నారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, బొమ్మిడి సతీష్‌రెడ్డి, వంచ మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు : ఎస్ఐ

నవతెలంగాణ-భిక్కనూర్

నిబంధనలకు అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఎస్సై సాయికుమార్ తెలిపారు. గురువారం మండలంలోని జంగంపల్లి గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా గణపతి ఊరేగింపులో డీజేను వినియోగిస్తున్నందుకు సీజ్ చేసినట్టు తెలిపారు. నిబంధనలు అతిక్రమించినందుకు అంతంపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు డీజే యజమానులపై, డీజే తరలించిన వాహనం, వాహన యజమానిపై కేసు నమోదు చేసి కోర్టుకు పంపినట్లు తెలిపారు. ప్రజలు వినాయక ఉత్సవాలను శాంతియుతంగా పండుగను జరుపుకొని పోలీసులకు సహకరించాలని సూచించారు.

కలెక్టర్‌ను కలిసిన బోధన్, బాన్సువాడ సబ్ కలెక్టర్లు


కలెక్టర్‌కు మొక్కను అందజేస్తున్న సబ్‌కలెక్టర్లు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ
బోధన్, బాన్సువాడ సబ్ కలెక్టర్లుగా నియామకమైన ఐఏఎస్ అధికారులు వికాస్ మహతో, కిరణ్మయి కొప్పిశెట్టి గురువారం నిజామాబాద్ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హను మంతును ఆయన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకేలు అందజేశారు. బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా కలెక్టర్ వారికి అభినందనలు తెలియజేశారు.

విద్యార్థులకు కంటి పరీక్షలు


విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహిస్తున్న అధికారులు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి
మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శపాఠశాల కళాశాలలో గురువారం గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నేషనల్ ప్రోగ్రాం, బ్లైండ్ లెస్ కంట్రోల్‌లో భాగంగా రాష్ట్రీయ బాలస్వస్తియ కార్యక్రమం వారు పాఠశాల. కళాశాలలో విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ రుబీన, ఫార్మసీస్ట్ రజిని, ఆప్తల్మిక్ ఆఫీసర్ బుజంగరెడ్డి, ఏ.యన్.ఎం. జ్యోతి, ప్రిన్సిపాల్, అధ్యాపక బందం పాల్గొన్నారు.

గురువుల కృషి వెలకట్టలేనిది


ఆర్మూర్ : ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించిన మండల విద్యాశాఖ అధికారి పింజా రాజగంగారాం

- ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

నవతెలంగాణ-విలేకరులు
సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఉపాధ్యాయ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులను సన్మానించారు. విద్యార్థులను జ్ఞానవంతులుగా తీర్చిదిద్దడంలో గురువుల కృషి వెలకట్టలేనిదని తెలిపారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టినరోజు సందర్భంగా సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటామని వివరించారు.

బాల్కొండ: లయన్స్ క్లబ్ ఆఫ్ బాల్కొండ ఫోర్ట్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని లయన్స్ క్లబ్ కార్యాలయంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. పలు పాఠశాలల ఉపాధ్యాయులను లయన్స్ క్లబ్ సభ్యులు శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. అనంతరం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు అందె వెంకటగిరి మాట్లాడుతూ ఉపాధ్యాయ దినోత్సవం సమాజంలో కీలకపాత్ర పోషిస్తున్న విద్యావేత్తలను గౌరవించే రోని అన్నారు. విద్యార్థులను ఉన్నత స్థాయిలో తీసుకెళ్లడంతో కీలకపాత్ర ఉపాధ్యాయులదేనని కొనియాడారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ బాల్కొండ ఫోర్ట్ అధ్యక్షులు అందే వెంకటగిరి, సెక్రెటరీ ద్యావతి పోశెట్టి, ట్రెజరర్ కటికే శ్రీనివాస్, డిస్ట్రిక్ చైర్మన్ సిహెచ్ కిషన్, సెకండ్ డిస్టిక్ చైర్మన్ భూసరత్నాకర్, సభ్యులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి: మండలంలోని ఉప్లూర్ జిల్లా పరిషత్ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు ఉపాధ్యాయ దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కే. రాజన్న, ఉపాధ్యాయులు సిరిమల్ల దేవన్న, సల్లూరి కిషన్ గౌడ్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్: ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఎంపికైన మండల ఉత్తమ ఉపాధ్యాయులకు మండల విద్యాశాఖ తరపున సన్మానించినట్టు మండల విద్యాశాఖ అధికారి పింజా రాజా గంగారం తెలిపారు. సన్మాన గ్రహీతలు ఇంకా రెట్టింపు ఉత్సాహంతో పనిచేయాల్సిన బాధ్యత ఉందని అన్నారు. కార్యక్రమంలో మండల నోడల్ ఆఫీసర్ వెంకన్న నర్సయ్య, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు, లక్ష్మీ నరసయ్య శ్రీనివాస్ , హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, రవీందర్, కవిత, చేతనకుమారి, సంఘ బాధ్యులు గంగాధర్, విఠ్ఠంగోపాల్, ప్రైవేట్ పాఠశాల కరస్పాండెంట్ గోపికృష్ణ, ప్రవీణ్ పవర్ పాల్గొన్నారు.

డిచ్‌పల్లి: మండలంలోని సుద్దపల్లి గ్రామంలో గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. రాబోవు రోజుల్లో విద్యార్థులకు మంచి విద్యాబోధన చేపట్టే విధంగా అధ్యాపకుల పేరు ప్రఖ్యాతలు తెచ్చే విధంగా కృషి చేస్తారని ఆశిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో గ్రామభివృది కమిటీ సభ్యులు, గ్రామ యువజన నాయకులు, గ్రామస్తులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్మూర్: తెలంగాణ విశ్రాంత ఉద్యోగుల సంఘంలో భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఇటీవల పదవీ విరమణ పొందిన మేక మోహన్ దాస్ వ్యాయామ ఉపాధ్యాయులు, సతీమణి హేమలత గురువారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పెన్షనర్స్ ఆఫీసులో నూతన సభ్యత్వం తీసుకొన్న సందర్భంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అవార్డు టీచర్స్ అసోసియేషన్ పక్షాన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవిత విశేషాలతో రూపొందించిన రాధాకృష్ణన్ జీవన తరంగాలు కరపత్రాన్ని రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు. అతిథులకు శాలువాలతో కండువాలు, జ్ఞాపికలతో సత్కరించారు. కార్యక్రమంలో తెలంగాణ విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ఆర్మూర్ డివిజన్ పెన్షనర్స్ విశ్రాంత ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షులు రామిరెడ్డి, అధ్యక్షులు జ్ఞానేశ్వర్, ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ రెడ్డి, కోశాధికారి గంగారాం, అసోసియేట్ అధ్యక్షులు హరి నారాయణ పాల్గొన్నారు. కార్యక్రమానికి సమన్వయకర్తగా ఈనాడు నర్సయ్య నిర్వహించారు. గురువు గొప్పతనం గురించి జింధం నరహరి పాట పాడారు. ఒక వ్యక్తి ఒక సమాజం ఎదుగుదలకు, పురోగతికి శ్రేయస్సుకు, గురువు మార్గదర్శనం తప్పనిసరి అని, వ్యక్తి వికాసానికైనా దేశ వికాసానికైనా గురువు ప్రోత్సాహం అన్నారు. ఉపాధ్యాయులందర్నీ సన్మానించారు. కార్యక్రమంలో ముత్తన్న, చిన్నయ్య, సుదర్శన్, నర్సింలు, రవీందర్ రెడ్డి,జింధం నరహరి, వేముల ప్రకాష్, పుష్కర్ రావు, గంగాధర్, సత్తయ్య, సదానంద్, సుధాకర్, సురేందర్ రెడ్డి, గంగామణి, సదాశివ్ పాల్గొన్నారు.

బాల్కొండ: శాంభవి హైస్కూల్ యాజమాన్యం ఉపాధ్యాయులరను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో చైర్మన్ బొట్ల మధుసూదన్ రాజు, ప్రిన్సిపల్ ఇంద్రాణి, కరస్పాండెంట్ రవీన్ ప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ మంజుల పాల్గొన్నారు.

నిజామాబాద్ సిటీ: విజయ్ హైస్కూల్‌లో రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గత 15 సంవత్సరాలుగా సేవలను అందిస్తున్న ప్రైమరీ, హైస్కూల్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులైన జి.పుష్పలత, బి. రాజశేఖర్, బి.శైలజాగౌడ్, బి.కల్యాణవీణలను స్కూల్ యాజమాన్యం సన్మానించారు. అనంతరం 10వ తరగతి విద్యార్థినీ విద్యార్థులు 'ఉపాధ్యాయులు'గా వ్యవహరించి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయబృందాన్ని విజయ్ హైస్కూల్ వ్యవస్థాపకులు డా. అమృతలత అభినందించారు

నిజామాబాద్: ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని మెండోర మండలంలోని వెల్గటూర్ లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ పాఠశాలలో సర్వేపల్లి రాధక్రిష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు బోధించారు. ప్రిన్సిపాల్ అజ్మత్ పాష మాట్లాడుతూ.. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చారని కొనియాడారు. ఒక్కరోజు ఉపాధ్యాయులుగా పాఠ్యాంశాలు బోధించడం చాలా గర్వంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులుగా పని చేయడం ఒక వరం అన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు అజ్మత్ పాష, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సిరికొండ: రేపటి తరాన్ని తీర్చి దిద్దే నేటి గురువులు గురుతర బాధ్యతతో ఉత్తమ సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని సత్యశోధక్ పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య అన్నారు. భారత మాజీ రాష్ట్రపతి, భారత రత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి, ఉపాధ్యాయ దినోత్సవాన్ని, విశ్వమాత నోబెల్ శాంతి గ్రహీత, భారత రత్న మదర్ థెరిస్సా వర్ధంతి సందర్భంగా సత్యశోధక్ పాఠశాలలో ప్రిన్సిపల్ ఆర్. నర్సయ్య ఉపాధ్యాయులతో కలిసి సర్వేపల్లి రాధాకృష్ణన్, మదర్ థెరిస్సా చిత్ర పటాలకు పూల మాలలను అలంకరించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ రాధాకృష్ణన్ ఉపాధ్యాయునిగా విద్యారంగంలో ఎన్నో అత్యున్నత బాధ్యతలతో వృత్తికే వన్నె తేవడమే కాకుండా భారత దేశ ఉప రాష్ట్రపతిగా, రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టి దేశాభివృద్ధికి కృషిచేసిన మహోన్నతుడని అన్నారు. దీన జనులకు మాతృ మూర్తిగా పేరొందిన మదర్ థెరిస్సా గొప్ప మానవత్వం గల మహిళా మూర్తి అని అన్నారు. మహనీయుల జీవిత ఇతి హాసాలను ఈ తరం పిల్లలు స్ఫూర్తిగా తీసుకుని మానవీయ విలువలు కలిగిన సామాజిక అభివృద్ధి నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.

నిజామాబాద్ సిటీ: విద్య బోధనతో విద్యార్థిని విద్యార్థులు తమ తలరాతను మార్చుకోవచ్చని జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపూడి రవికుమార్ అన్నారు. తల్లిదండ్రులు జన్మనిస్తే గురువు విద్యార్థి భవిష్యత్తును తీర్చిదిద్దుతారని, ప్రతి విద్యార్థి ఉపాధ్యాయులు, అధ్యాపకులను గౌరవించాలని అన్నారు. నిజామాబాద్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ బుద్ధిరాజ్ అధ్యక్షత వహించగా, జిల్లా ఇంటర్ విద్య అధికారి రవి కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు పాఠాలను శ్రద్ధతో విని భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి ఉన్నతమైన లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని లక్ష్యసాధన దిశగా విద్యను అభ్యసించాలని అన్నారు. ప్రిన్సిపల్ బుద్ధిరాజ్ మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థిపై అధ్యాపకులు శ్రద్ధ వహించి భావిభారత పౌరులను తీర్చిదిద్దడానికి కృషి చేయాలని తెలిపారు. ఏ వృత్తి అయిన ఒక గురువు వద్దనే విద్యను అభ్యసించాల్సి ఉంటుందని అన్నారు. విద్యార్థినులు అధ్యాపకులుగా మారి విద్యను బోధించారు. ఒకరోజు అధ్యాపకులుగా పనిచేసిన విద్యార్థులకు ఈ సందర్భంగా జిల్లా ఇంటర్ విద్యా అధికారి రవి కుమార్, ప్రిన్సిపాల్ బుద్ధిరాజు, అధ్యాపకులు సర్టిఫికెట్లను అందజేశారు.

మోపాల్: మండలంలోని మంచిప్ప గ్రామంలో గల జ్ఞానోదయ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ దేవా శంకర్, కరస్పాండెంట్ లక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కంఠేశ్వర్: నగరంలోని మారుతి నగర్‌లోగల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్‌స్ట్రక్షన్ ఆధ్వర్యంలో దివ్యాంగుల పాఠశాలలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవానికి ముఖ్యఅతిథిగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జ్ పద్మావతి హాజరయ్యారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గురువులు చెప్పిన ప్రతి విషయం శ్రద్ధగా విని ఆచరించినట్లయితే వారు జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగగలుగుతారని అన్నారు. దివ్యాంగ బాలలకు చదువు చెప్పడం అనేది శ్రమ ఓర్పుతో కూడుకున్న అంశం అని, దివ్యాంగులను డిజేబుల్డ్ అనే పదం వాడకుండా ఏబుల్డ్ అని పిలవాలని చెప్పారు. దివ్యాంగులకు చాలా ప్రతిభ ఉంటుందని, అది గుర్తించి ఆ రంగంలో వారిని ప్రోత్సహించాలన్నారు. అంధ విద్యార్థులు పలువురు చక్కగా పాడగలుగుతారని ఇంకొంతమంది డాన్స్ యోగ చేయగలుగుతారని అటువంటి వారి ప్రతిభను గుర్తించి వాళ్లను ప్రోత్సహిస్తున్న స్నేహ సొసైటీవారిని అభినందించారు. అనంతరం గౌరవ అతిథిగా హాజరైన జిల్లా సంక్షేమ అధికారి రసూల్ బి మాట్లాడుతూ దివ్యాంగులకు సరైన శిక్షణ ఇచ్చినట్లయితే వారు సకలాంగులతో పోటీపడి అభివృద్ధి చెందుతారని అన్నారు. అనంతరం ఉపాధ్యాయులను సన్మానించారు. అనంతరం జాదు రంగనాథ్ తన మ్యాజిక్ షో తో విద్యార్థులను అలరించారు. స్నేహ సొసైటీలో పనిచేస్తున్న సిబ్బందికి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అనంతరం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సీఈఓ నాగభూషణం, స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్దయ్య, ప్రిన్సిపల్ జ్యోతి, లోకల్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బాబుగౌడ్ పాల్గొన్నారు.

డిచ్‌పల్లి: విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేది ఉపాధ్యాయులని ఎంపిఓ శ్రీనివాస్ గౌడ్, మేజర్ గ్రామపంచాయతీ గ్రేడ్ వన్ కార్యదర్శి నిట్టు కిషన్ రావు అన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని నడ్పల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలోఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు సురేష్ దేశ్‌పాండే, విజయ జ్యోతి, వెంకటరమణి, బాలమణి, దీప, శోభ, పాటు సంతోష్, రాము, శ్యామ్ సన్, బాబా,బిల్డ్ అసిస్టెంట్ మహిపాల్ పాల్గొన్నారు.

ధర్పల్లి : మండలంలోని రేకులపల్లి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు అంకం నరేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయుడు నిరంతర విద్యార్థిగా ఉన్నప్పుడే సరైన విధంగా బోధించగలుగుతాడని అన్నారు. ఉపాధ్యాయులు స్వాతి సవిత శ్రీలతలను సన్మానించారు.

జక్రాన్‌పల్లి: మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులను మండల ఎన్డీసీసీ బ్యాంకు మేనేజర్ శాలువాతో పూలబొకేలతో ఘనంగా సన్మానించారు. ప్రైమరీ పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఉపాధ్యాయులను ఎన్‌డిసిసిబ్యాంక్ తరపున సన్మానించారు.



నిజామాబాద్ సిటీ: జూనియర్ కళాశాలలో...


నిజామాబాద్: మెండోర మండలంలోని వెల్గటూర్ లిటిల్‌ఫ్లవర్ స్కూల్లో


జక్రాన్‌పల్లిలో..

ఎకో- ఫ్రెండ్లి మట్టి వినాయకుల తయారీ



ఎకో ఫ్రెండ్లీ వినాయకులు తయారుచేసిన విద్యార్థులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ
గిరిరాజ్ కళాశాల (ఏ) నందు గురువారం ఎకా- ఫ్రెండ్లి మట్టి వినాయకుల ప్రతిమలను తయారు చేసే కార్యక్రమాన్ని అన్ని విభాగాల 1 నుండి 6 ఎన్ ఎస్ ఎస్ ఆధ్యర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చాదాపు 100 మంది విద్యార్థులు మట్టి గణపతి ప్రతిమలను తయారు చేశారు. ఈ కార్యక్రమంలో కాళాశాల ప్రిన్సిపాల్ పి. రామ్మోహన్ రెడ్డి ప్రాతినిధ్యం విహించి విద్యార్థులకు అవగాహన కల్పంచారు. ఈ సందర్భంగా విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుతుతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ ఇ. వెంకటరమణ, జి. సుధాకర్ రావ్ జి. నాగజ్యోతి, యం. దస్తప్ప, టి, నరేష్ కుమార్, యస్. రజిత, వైస్ ప్రిన్సిపాల్ రంగరత్నం, భరతరాజ్, జయప్రసాద్, రామకృష్ణ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఉత్తమ డిపో మేనేజర్ అవార్డు గ్రహీతకు సన్మానం

- సత్కరించిన అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు


ఈవార్డు గ్రహీతను సన్మానిస్తున్న యువజన సంఘం సభ్యులు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి
ఇటీవలే తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో తెలంగాణ రాష్ట్ర స్థాయి ఉత్తమ డిపో మేనేజర్‌గా అవార్డు పొందిన మండలంలోని నాగాపూర్ గ్రామానికి చెందిన నల్ల సాయన్న ను మండల అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో ఏర్పాటు చేసిన సన్మాన సభలో సన్మానించారు. ఈ సందర్భంగా మండల అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్రస్థాయి అవార్డు గ్రహీత సాయన్న నిజామాబాద్ జిల్లాలోని మారుమూల కమ్మర్‌పల్లి మండలంలోని నాగపూర్ గ్రామంలో నిరుపేద కుటుంబంలో జన్మించి చిన్ననాటి నుండి కష్టపడి చదివి రాష్ట్ర స్థాయిలో ఉత్తమ డిపో మేనేజర్‌గా అవార్డు పొందడం గర్వకారణం అన్నారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ఉత్తమమైన, నాణ్యమైన సేవలు అందించి నిజామాబాద్-2 డిపోను అన్ని రంగాల్లో అగ్రగ్రామిగా నిలిపినందుకు తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎండి సజ్జనార్ చేతుల మీదుగా అవార్డు తీసుకోవడం చాలా అభినందనీయమన్నారు. రానున్న రోజుల్లో ఉన్నత పదవులు, రాష్ట్ర జాతీయ స్థాయిలో అవార్డులు పొందాలని కోరారు. అనంతరం పూలమాలతో శాలువా కప్పి మెమెంటోతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మండల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు సుంకరి విజయ్, గౌరవ అధ్యక్షుడు పాలేపు నర్సయ్య ప్రధాన కార్యదర్శి సింగరి రాజేశ్వర్, కార్యదర్శి తెడ్డు రమేష్, మాజీ ఎంపీటీసీ మైలారం సుధాకర్, పాలెపు చిన్న గంగారాం, క్రియాశీల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో అత్యవసర ఆరోగ్య సేవలు అందించాలి

- పీవోడబ్ల్యు

నవతెలంగాణ-ఆర్మూర్
రాష్ట్రంలో అత్యవసర ఆరోగ్య సేవలు అందించాలనీ పిఓ డబ్ల్యు. జిల్లా అధ్యక్షురాలు గోదావరి అన్నారు. డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత ఆరు రోజులుగా రాష్ట్రంలో భారీ వర్షాలతో లక్షలాది కుటుంబాలు అతలాకుతలమవుతున్నాయని అన్నారు. అనేకమంది ఈ వరదల్లో మరణించారని, పశువులు గొర్లు, మేకలు చనిపోయాయని గుర్తు చేశారు. ఇదే సమయంలో నెల రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా డెంగ్యూ టైఫాడ్. జ్వరాలతో రాష్ట్రమంతా భయానక పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో డాక్టర్ల కొరత, సిబ్బంది కొరత, మందుల కొరతతో ల్యాబ్‌లలో టెక్నీషియన్స్ లేక కనీస పరీక్షలు కూడా చేసుకునే స్థితిలో రాష్ట్రం కొట్టుమిట్లాడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వరదల్లో ఈ జ్వరాలు మరింత పెరిగినయని అందుకని రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ క్యాంపులు నిర్వహించి ప్రజల్ని ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ సేవలు అందక ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయిస్తే పుస్తెలను అమ్మిన ఫీజులు కట్టలేని స్థితిలో కుటుంబాలు ఉన్నాయని అన్నారు. అవసరం లేకున్నా ఆసుపత్రులు అడ్మిషన్ చేసుకొని లక్షల రూపాయలు దండుకుంటున్నారని, దీనిపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ భారీ వర్షాల్లో చనిపోయిన కుటుంబాలకు 10 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా. కుటుంబంలో ఒకరికి ఉద్యోగం. ఇండ్లు కూలిపోయిన వారికి ఐదు లక్షల రూపాయలు.. పంట నష్టపోయిన వారికి ఎకరాన 50వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో. జిల్లా ఉపాధ్యక్షురాలు సంత్తెక్క, లక్ష్మి, పద్మ, మమత, సునీత తదితరులు పాల్గొన్నారు.

60 అడుగుల వినాయకుడు ముస్తాబు



నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ
నిజామాబాద్ నగరంలోని పోచమ్మ గల్లీలో 60 అడుగుల ఎత్తుగల వినాయక విగ్రహాన్ని ముస్తాబు చేస్తున్నారు. ఈనెల 7 న వినాయక చవితి ఉండడంతో వినాయక విగ్రహం పనులు తుదిదశకు చేరాయి

ఇంజనీరింగ్ కాలేజీగా అప్‌గ్రేడ్ చేయాలి

- ప్రభుత్వ సలహాదారులు

షబ్బీర్ అలీకి పిడిఎస్‌యు వినతి


వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ
నిజామబాద్ జిల్లా కేంద్రంలోగల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను ఇంజనీరింగ్ కళాశాలగా అప్‌గ్రేడ్ చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్యు) ఆధ్వర్యంలో గురువారం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్ మాట్లాడుతూ.. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను ఇంజనీరింగ్ కళాశాలగా మార్చడం ద్వారా నిజామబాద్ జిల్లా విద్యార్థులకే గాక మిగతా జిల్లా విద్యార్థులకు కూడా సాంకేతిక విజ్ఞానం అందుతుందని తెలిపారు. పేద మధ్యతరగతి విద్యార్థులకు ఇంజనీరింగ్ విద్య చదివే అవకాశం అందుతుందని తెలిపారు. విద్యార్థులు డిజిటల్ రంగం వైపు అడుగులు వేస్తారని కోరారు. ఇంజనీరింగ్ కళాశాల అనేది నిజామాబాద్ ప్రజల, విద్యార్థుల ఆకాంక్ష అని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా నిజామాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా ఇంజనీరింగ్, బాలికల డిగ్రీ కళాశాల మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. నగరంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో అన్ని రకాలుగా సౌకర్యాలు ఉన్నాయని అన్నారు. ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ స్పందిస్తూ నిజామబాద్ నగరంలో ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల కచ్చితంగా ఇంజనీరింగ్ కాలేజీగా తీర్చిదిద్దుతారని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు నాగేష్, సలీం, నసీర్, సృజన్, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లిలో దోమల నివారణకు ఫాగింగ్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి
మండల కేంద్రంలో దోమల నివారణకు స్థానిక గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గురువారం ఫాగింగ్ చేయించారు. ఎడతెరిపి కురిసిన వర్షాల మూలంగా పలు కాలనీలో నీటిమడుగులు ఏర్పడిన నేపథ్యంలో వాటిలో దోమలు వృద్ధి చెందకుండా ఫాగింగ్ చేయించారు. గ్రామంలో కొంతకాలంగా దోమల బెడద కూడా ఎక్కువయ్యింది. ఇదే సమయంలో సీజనల్ జ్వరాలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. దీంతో గ్రామస్తుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో దోమల నివారణ కోసం గ్రామంలోని అన్ని వీధుల్లో, గొల్లపేట గాంధీనగర్, ఇందిరమ్మ కాలనీలో ఫాగింగ్ చేశారు.

విద్యార్థులకు టీ షర్ట్స్ వితరణ

నవతెలంగాణ-మాక్లూర్
మండలంలోని మానిక్ బండారు గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు టీ షర్ట్స్ వితరణ గురువారం చేశారు. ఈ సందర్భంగా ఖో ఖో స్పోర్ట్స్ విద్యార్థులకు దయానంద రెడ్డి, విద్యార్థులకు సుమారు రూ. 50 వేల విలువగల టీ షర్ట్స్‌లను స్థానిక ఉపాధ్యాయులు గంగాధర్ అందజేశారు. ఆయన దాతృత్వానికి స్థానికులు, జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గ ప్రసాద్, మండల విద్యాశాఖ అధికారి రాజ్ గంగారెడ్డి అభినందించారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ రాయ్ సింగ్, విడిసి చైర్మన్ వినోద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా షష్టిపూర్తి మహెూత్సవ కార్యక్రమం



నవతెలంగాణ-భిక్కనూర్

పట్టణ కేంద్రంలో ప్రముఖ వ్యాపారవేత్త, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పురం రాజమౌళి రాణి దంపతుల షష్టి పూర్తి మహెూత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజమౌళి కుమారులు రాజు, రాకేష్ తల్లిదండ్రులకు పాద పూజలు చేసి, వస్తువులతో తులాభార కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల ప్రజా ప్రతినిధులు, వ్యాపారవేత్తలు, షష్టిపూర్తి మహెూత్సవంలో పాల్గొని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, న్యాయవాదులు, ఆయా పార్టీల సీనియర్ నాయకులు, రాజమౌళి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

బైక్ అదుపుతప్పి యువకుడు మృతి

నవతెలంగాణ-పిట్లం

బైక్ అదుపుతప్పి యువకుడు మృతి చెందిన ఘటన మండల కేంద్రంలో బుధవారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై రాజు వివరాల ప్రకారం.. మండల కేంద్రంలోని బుడగ జంగం కాలనీకి చెందిన విభూతి ధర్మయ్య అలియాస్ ప్రవీణ్ కుమార్ (18) తన స్నేహితుడైన గూల కృష్ణతో కలిసి బైక్‌పైన చిన్నకొడప్‌గల్ గ్రామపంచాయతీలోని రామలింగేశ్వర ఆలయ గుడికి వెళ్దామని కాలనీ నుంచి గద్దె గుండు తండా సమీపంలో నేషనల్ హైవే 161 మీదుగా యూటర్న్ తీసుకొని హైవేపై బైకును అతివేగంగా, అజాగ్రత్తగా నడపగ హైవే పక్కన ఉన్న ఇనుప రింగును ఢీకొన్నారు. ఆ రిలింగ్ ప్రవీణ్ కడుపులో, చాతిపై కోసుకుపోవడంతో ప్రవీణ్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఆయన స్నేహితుడైన గుల కృష్ణకు గాయాలవడంతో స్థానిక ఆసుపత్రికి తరలించారు. మృతుడి అక్క మంచి సాయవ్వ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి తల్లితండ్రి లేరని ఆయన తెలిపారు.

తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలి

- అధికారులకు ఎమ్మెల్యే వేముల ఆదేశం
- దెబ్బతిన్న రోడ్లు పరిశీలన
- సమస్యలను మంత్రుల దృష్టికి తీసుకెళ్తానన్న ఎమ్మెల్యే



దెబ్బతిన్న రోడ్డును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వేముల

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

భారీ వర్షాల వల్ల నియోజకవర్గంలో కమ్మర్ పల్లి, వేల్పూర్ మండలాల్లో దెబ్బతిన్న రోడ్లను మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి గురువారం పరిశీలించారు. కమ్మర్ పల్లి మండలంలోని అమీర్ నగర్, కొనసముందర్ గ్రామాల మధ్య ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తెగిపోయిన పంచాయతీరాజ్ రోడ్డును ఎమ్మెల్యే పరిశీలించారు. రోడ్డు తగ్గిపోవడం మూలంగా సమీప పంట పొలాలకు జరిగిన నష్టం వివరాలను ఆయన స్థానిక బిఆర్ఎస్ నాయకులను అడిగి తెలుసుకున్నారు. తెగిపోయిన రోడ్డు వద్దకు కారులో వెళ్లి పరిస్థితి లేకపోవడంతో మాజీ సర్పంచ్ ఇంద్రాల రాజుతో కలిసి ఆయన బైక్ పై వెళ్లి పరిశీలించారు.వేల్పూర్ మండలంలో వేల్పూర్, రామన్న పేట గ్రామాల మధ్యలో ఆర్ అండ్ బి రోడ్ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తెగిపోవడంతో ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి సందర్శించి పరిశీలించారు. 63వ నంబర్ జాతీయ రహదారి నుండి పడగల గ్రామానికి వెళ్లే దారిలో రోడ్డు మీద నుండి నీరు పారుతున్న లోలెవెల్ కల్వర్టును ఆయన పరిశీలించారు. కల్వర్టు ఎత్తును పెంచేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. అంక్సాపూర్ నుండి పోచంపల్లి వెళ్లే దారిలో దెబ్బతిన్న రోడ్లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో భారీ వర్షాల మూలంగా దెబ్బతిన్న పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి రోడ్లను సంబంధిత మంత్రుల దృష్టికి తీసుకువెళ్తానన్నారు. ఫ్లడ్ నిధులు కేటాయించి దెబ్బతిన్న రోడ్లను తక్షణమే పునరుద్ధరించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.ప్రస్తుతము రాకపోకలు పునరుద్ధరించడానికి వెంటనే తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టాలని, శాశ్వత పరిష్కారం కోసం ప్రతిపాదనలు తయారు చేసి ప్రభుత్వానికి పంపించాలని అధికారులను ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి ఆదేశించారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, తదితరులు ఉన్నారు.

వరద బాధితులకు జుక్కల్ ఎమ్మెల్యే నెల జీతం విరాళం

నవతెలంగాణ-మద్నూర్

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం జిల్లా అతులాకుతులమైనందున ఖమ్మం జిల్లా వరద బాధితులకు అండగా జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ఒక నెల వేతనాన్ని విరాళంగా ప్రకటించారు. త్వరలో ప్రభుత్వ పెద్దలను కలిసి చెక్కును అందజేయనున్నట్లు ఆయన తెలిపారు.

ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల స్థాపించండి

- తెలంగాణ విద్యార్థి పరిషత్
- ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీకి వినతి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

తెలంగాణ విద్యార్థి పరిషత్ తరఫున ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనారిటీ సలహాదారు షబ్బీర్ అలీకి తెలంగాణ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో స్థానిక ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. నిజామాబాద్ జిల్లా కేంద్రం కంఠేశ్వర్ ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇంజనిరింగ్ కళాశాలను ఏర్పాటు చేయాలని కోరారు. పాలిటెక్నిక్ కళాశాల మైదానం లో భూమిని కేటాయించి, ఇంజనిరింగ్ కళాశాల స్థాపనకు ప్రభుత్వం ముందడుగు వేయాలని అన్నారు. ఇంజనీరింగ్ చదవాలనే బడుగు బలహీనర్గాల విద్యార్థులు అప్పులు చేసి ఆస్తులు అమ్ముకొని లక్షల రూపాయలు వెచ్చించి పట్టణ ప్రాంతాల్లో ఇంజనీరింగ్ కళాశాలలో చదువుతున్నారని తెలిపారు. గత ప్రభుత్వం కూడా నిజామాబాద్‌లో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయకుండా ఐటీ హబ్ పేరుతో హంగామా చేసి విద్యార్థులను అగం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అయినా ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చెయ్యాలని విన్నవించారు. అదనంగా మహిళా డిగ్రీ కళాశాల, ఫార్మసీ, వెటర్నరీ కళాశాలల స్థాపనకు కాంగ్రెస్ ప్రభుత్వం పూనుకోవాలని విజ్ఞప్తి చేశారు. మహిళా డిగ్రీ కళాశాల స్థాపన కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చారని, దాన్ని నెరవేర్చాలని అభ్యర్థించారు. ఇలా ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించాలని తెలంగాణ విద్యార్థి పరిషత్ అధ్యక్షుడు బొబ్బిలి కళ్యాణ్ పేర్కొన్నారు. మెమెరాండంను సీఎం ఆఫీస్కి పంపాలీనీ షబ్బీర్ అలీ అధికారులకు ఆదేశించారు. ప్రత్యేకంగా సీఎం గారితో చర్చిస్తానని హామీనిచ్చారు. కార్యక్రమంలో నగర అధ్యక్షులు అఖిల్ నాయకులు రవి, వినయ్, సాయి, రాజేష్ పాల్గొన్నారు

హెచ్ఐవి రహిత సమాజానికి కృషి

నవతెలంగాణ-భిక్కనూర్

హెచ్ఐవి రహిత సమాజానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని జాతీయ ఎయిడ్స్ నివారణ సంస్థ ప్రతినిధి పి.కే.పత్ర, రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సహాయ సంచాలకులు ప్రసాద్ తెలిపారు. గురువారం భిక్కనూర్ పట్టణ కేంద్రంలో వై.ఆర్.జీ.కేర్ లింకు వర్కర్ స్కీం ఆధ్వర్యంలో హెచ్ఐవిపై అవగాహన శిబిరాన్ని స్థానిక పంచాయతీ కార్యదర్శి మహేష్‌గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన న్యాకో బృందం సభ్యులు మాట్లాడుతూ.. హెచ్ఐవిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, నివారణ జాగ్రత్తలతోనే హెచ్ఐవి రహిత సమాజం ఏర్పడుతుందన్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన హెచ్ఐవి అవగాహన కార్యక్రమంలో పలువురికి రక్త పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ మేనేజర్ చల్ల సుధాకర్, లింకు వర్కర్ స్కీం డిఆర్‌పి గర్దాస్ సుధాకర్, సూపర్వైజర్ జ్యోతి, లింకు వర్కర్లు శివరాం, బాల్ కిషన్ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి, ఎల్లారెడ్డి ఎమ్మెల్యేతో ఐబీపీఎం వైస్ ప్రెసిడెంట్ భేటీ

నవతెలంగాణ-లింగంపేట్

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎల్లారెడ్డి నియోజకవర్గ శాసనసభ్యులు మదన్ మోహన్‌రావుతో ఐబీపీఎం వైస్ ప్రెసిడెంట్ గురువారం భేటీ అయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎల్లారెడ్డి నియోజకవర్గ శాసనసభ్యులు మదన్‌మోహన్ రావును ప్రపంచ దిగ్గజ టెక్ సంస్థ ఐబీఎం వైస్ ప్రెసిడెంట్ (ఎమర్జింగ్ టెక్ అడ్వకసీ) డానియెలా కాంబ్ మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్ వేదికగా జరుగుతోన్న గ్లోబల్ ఏఐ సదస్సు 2024 ప్రాంగణంలో వీరు సమావేశమయ్యారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఏఐ భవిష్యత్తు, నూతన ఆవిష్కరణల అన్వేషణ తదితర అంశాలపై చర్చించారు.

కాంగ్రెస్ పార్టీ యువజన సభ్యత్వం నమోదు చేయాలి

నవతెలంగాణ-దోమకొండ

మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా యువజన అధ్యక్షునిగా మధు, యువజన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు గొడుగుల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో గురువారం ప్రారంభించారు. ఆన్లైన్ ద్వారా సభ్యత నమోదు కార్యక్రమాన్ని వారు ప్రారంభించి, యువజన నాయకులకు సభ్యత్వ నమోదు ఎలా చేయాలో డెమో ద్వారా అవగాహనా చేశారు. కార్యక్రమంలో మండల యువజన అధ్యక్షుడు అశబోయిన శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అనంతరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్రబోయిన స్వామి, మాజీ జడ్పీటీసీ తీర్మాల్ గౌడ్, పట్టణ అధ్యక్షులు సీతారం మధు, నాయకులు నర్సారెడ్డి, గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భారతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మట్టి వినాయకులు పంపిణీ



వినాయక ప్రతిమలను అందజేస్తున్న న్యాయవాది

నవతెలంగాణ-భిక్కనూర్

పట్టణ కేంద్రంలో భారతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం మట్టి వినాయక విగ్రహాలను ప్రముఖ న్యాయవాది లింగాల రాజబాబు గౌడ్ గ్రామ ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించడానికి ప్రజలందరూ వినాయక పండుగ రోజు మట్టి వినాయకుడిని పూజించాలనే ఉద్దేశంతో గ్రామంలో 1000 మట్టి వినాయక విగ్రహాలను భారతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి పంపిణీ చేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ ప్రజలు డాక్టర్ సత్య నారాయణ, సుబ్బారావు, మధుసూదన్, సిద్దాగౌడ్, జ్ఞానేశ్వర్, రాకేష్, ప్రవీణ్, ఏళ్ళగౌడ్, ప్రవీణ్, కల్యాణ్, హరీష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

చౌకబారు ప్రకటనలు మానుకోవాలి

- ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల ఐకాస, ఎంప్లాయిస్ జేఏసీ

నవతెలంగాణ-కంఠేశ్వర్

రాష్ట్ర ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల జేఏసీ అకాల వర్షాల కారణంగా నిరాశ్రయులు అయిన వరద బాధితుల కోసం అపన్న హస్తం అందించడానికి ముందుకు వచ్చి, ప్రభుత్వానికి సహకరించే రీతిలో దాదాపు 130 కోట్ల ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల ఒకరోజు మూలవేతనాన్ని విరాళంగా ప్రకటించగా బోగస్ జేఏసీ నేతగా, బాధ్యుడిగా తను ఇప్పించినట్లు ఒక ప్రకటన చేయడం సత్యదూరమని ఎంప్లాయిస్ జె ఏ సి నిజామాబాద్ జిల్లా జిల్లా చైర్మన్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు అలుక కిషన్ ఆరోపించారు. ఉద్యోగ ఉపాధ్యాయ, పెన్షనర్లు వరద బాధితులకు ఒకరోజు మూలవేతనం విరాళం ఇస్తే చౌకబారు ప్రకటనలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. గురువారం టిఎన్జీవో జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా చైర్మన్ అలుక కిషన మాట్లాడుతూ... అజ్ఞాత వ్యక్తులు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. గుర్తింపు పొందిన ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సంఘాల భాగస్వామిగా ఉన్న జాయింట్ యాక్షన్ కమిటీ మారం జగదీశ్వర్, ఏలూరి శ్రీనివాసరావు నాయకత్వంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల శ్రేయస్సుకు పోరాటం చేస్తుందే కానీ, వేరే ఇతర జేఏసీలు కావని తెలిపారు. వరదలలో ఆశ్రయం కోల్పోయి నిరాశ్రయులైన అందరికీ కొంత సేవ చేయాలని ప్రభుత్వానికి విరాళం ప్రకటించిందని పేర్కొన్నారు.ప్రభుత్వ ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల్లో గందరగోళం సృష్టిస్తూ గుర్తింపు సంఘాల్లో భాగస్వామ్యం దొరకని వ్యక్తులను పోగు చేసి జేఏసీ నాయకులుగా చలామణి అవుతూ ఇటు సంఘాలను అటు ప్రజలను గందరగోళానికి గురి చేయడం భావ్యం కాదని అన్నారు. ప్రభుత్వ గుర్తింపు సంఘాలన్నీ మారం జగదీశ్వర్ ఏలూరు శ్రీనివాసరావు, అధ్యక్షతన చేపట్టిన జాయింట్ యాక్షన్ కమిటీ లోనే భాగస్వామ్యమై ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం గుర్తింపు లేని కొన్ని సంఘాలను కొందరు వ్యక్తులను పోగుచేసుకుని ఉద్యోగుల్లో, ఉద్యోగ సంఘాల్లో గందరగోళం సృష్టిస్తున్న వారిపై ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ సంఘం ద్వారా ఉద్యోగుల ఒకరోజు మూల వేతనాన్ని 130 కోట్ల రూపాయలు వరద బాధితులకు ఇచ్చామన్నారు. వారే ఇప్పించినట్లుగా చెప్పడం , హేయమైన చౌకబారు ప్రకటనలకు చర్యలకు నిదర్శనమని అలుక కిషన్ విమర్శించారు. ఇప్పటికైనా అలా అనుచిత వ్యాఖ్యలు చేసేవారు వారి వైఖరిని మార్చుకోవాలని, లేకుంటే పర్యసనాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. సమావేశంలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, టీఎన్జీవో జిల్లా సహాధ్యక్షులు చిట్టి నారాయణ రెడ్డి, కేంద్ర బాధ్యులు ఎం.సతీష్, టీఎన్జీవో జిల్లా కార్యవర్గ సభ్యులు జాకీర్ హుస్సేన్, ఉమా కిరణ్, పందిరి స్వామి, సంఘాల నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అలుక కిషన్

బదిలీ, ఉద్యోగ విరమణ పొందిన వారికి సన్మానం

నవతెలంగాణ-భిక్కనూర్

పట్టణ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహించిన వైద్య సిబ్బంది వివిధ ప్రాంతాలకు బదిలీపై వెళ్ళిన వారి సేవలను గుర్తిస్తూ శాలువాతో సత్కరిస్తూ గురువారం వీడ్కోలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అలాగే గత కొన్ని సంవత్సరాలుగా ఉత్తమ వైద్య సేవలు అందించిన ఇద్దరు కంటింజెంట్ వర్కర్లు లక్ష్మీ, గంగవ్వ పదవి విరమణ పొందిన వారిని శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ యేమిమా, హెచ్ఈఓ వెంకటరమణ వైద్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.

పంట నష్టం అంచనా వేసి ప్రభుత్వానికి నివేదించాలి

- చెరువులు, కుంటలు చెక్ డ్యాంలు ఎప్పటికప్పుడు ఇరిగేషన్ అధికారులు పర్యవేక్షించాలి
- అధికారులతో సమీక్షలో ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి

నవతెలంగాణ- బాల్కొండ

చెరువులు, కుంటలు చెక్ డ్యాంలు ఎప్పటికప్పుడు ఇరిగేషన్ అధికారులు పర్యవేక్షించాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో బాల్కొండ నియోజకవర్గ పరిస్థితులపై రెవెన్యూ, ఇరిగేషన్, వ్యవసాయ శాఖ అధికారులతో బాల్కొండ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల నియోజకవర్గంలో పరిస్థితిని ఎమ్మెల్యే వేముల అధికారులను అడిగి తెలుసుకున్నారు. చెరువులు, కుంటలు, చెక్ డ్యామ్‌ం అన్ని సవ్యంగా ఉన్నాయని ఇరిగేషన్ అధికారులు తెలిపారు. చెరువులు పూర్తి స్థాయిలో నిండినందున మళ్ళీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో ఇరిగేషన్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఎప్పటికప్పుడు చెరువులను పర్యవేక్షించాలని ఎమ్మెల్యే అన్నారు.పంట మెండోరా మండలము బుస్సాపూర్ లో సుమారు 40 ఎకరాల్లో గ్రౌండ్ నట్ పంట, వేల్పూర్ మండలం మోతెలో 10 ఎకరాల్లో వరి, పచ్చల నడకుడ గ్రామంలో 5 ఎకరాల్లో మొక్కజొన్న పంటలకు నష్టం వాటిల్లిందని వ్యవసాయాధికారులు అన్నారు. పంట నష్టంపై ప్రభుత్వానికి నివేదిక అందించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. పంటలు చేతికొచ్చే సమయం కావున మళ్ళీ వర్షాలు కురిస్తే పంట నష్టం పెరిగే అవకాశం ఉన్నందున రైతులు జాగ్రత్తలు తీసుకునేలా వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాలతో బాల్కొండ నియోజకవర్గంలో పెద్దగా ఆస్థి, ప్రాణం నష్టం జరుగలేదని రెవెన్యూ అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా మోర్తాడ్ మండల కేంద్రం మొండి వాగు ప్రవాహంలో ప్రమాదవశాత్తు గల్లంతు అయ్యి చనిపోయిన కామారెడ్డి కి చెందిన రైతు కూలి వివరాలను ప్రభుత్వానికి నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. రాబోవు రోజుల్లో ఇంకా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి ప్రాణ, ఆస్తి నష్టం లేకుండా చూడాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఆర్‌డిఓ రాజగౌడ్, ఎడిఎ శ్రీనివాస రాజు, తహశీల్దార్లు, ఇరిగేషన్ డీఈ సురేష్, ఏఈలు, మండల వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి